ఆధునికడిజైన్స్‌లో గ్యారంటీకలర్స్‌తో
మన్నికకు ప్రసిద్ధిగాంచిన
ojee ఓజీ
హౌండ్‌లూమ్ కాటన్ లుంగీలుదుప్పట్లు
50x60, 80x80, మరియు 100x100 సెంటర్లలోలభించును
విశ్వనాథన్ టెక్స్‌టైల్స్ * సేలం-6.

హైదరాబాదు ఎడిషన్
ఉదయం
హైదరాబాదు
సోమవారం
17-10-1977
THE ANDHRA PATRIKA
Regd No. H/HD 231
Licenced to Post
Without Prepayment

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

FOUNDER: DESODDHARAKA K. NAGESWARA RAO

HYDERABAD EDITION
పుటలు: 64
సంచిక: 194
వెల: 6
వెల: 30 పైసలు

ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన మర్ఫీ రేడియోలకు
సుడ్‌విల్ ఎంటర్‌ప్రైజెస్
ఇండియన్ చేంబర్ బిల్డింగ్సు,
గుంటూరు-1

murphy radio
Delivers the home!
Phone: 20146

శ్రీహరికోటనుండి ఉపగ్రహ ప్రయోగానికి ఉపకరించే మొదటి రాకెట్ ప్రయోగం

శ్రీమతిగాంధి 30న హైదరాబాద్ రాక

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబరు 16: పూర్వ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ఈ నెల 30వ తేదీ ఇక్కడకు వస్తారు. ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు నేటిరాత్రి న్యూఢిల్లీ నుండి వచ్చిన వెంటనే విలేకరులతో సూటిగా ఈ విషయం చెప్పారు. శ్రీమతి గాంధి ఒక్క రోజు రాష్ట్ర రాజధానిలో వుంటారని, 30వ తేదీ సాయంత్రం ఎజ్జిబిషన్ గ్రౌండ్స్‌లో జరిగే బహిరంగ సభలో ప్రసంగిస్తారని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

మద్రాసు, అక్టోబరు 16: నెల్లూరు జిల్లా శ్రీహరికోట రాకెట్ ప్రయోగ కేంద్రం నుంచి తొలి దశల రాకెట్‌ను భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ నిన్న విజయవంతంగా ప్రయోగించింది. శనివారం సాయంత్రం 5—30 కి ఈ ప్రయోగం జరిగిందని నేడిక్కడ విడుదలైన అధికార ప్రకటన తెలియ చేసింది.

తిరువేంద్రంలోని విక్రమ్ సారాభాయ్ అంతరిక్ష కేంద్రం ఈ రాకెట్‌ను రూపొందించింది. ఈ రాకెట్ ప్రయోగించక ముందే నిర్ణయించిన మార్గంలో అది ప్రయాణించేట్లు చూడటానికి, అలాగాక మార్గం తప్పితే వెంటనే దానిని నిరోధించేందుకు అవసరమైన అనేక పరికరాలను సలల్ తేలింది. ఉపగ్రహాలను ప్రయోగించే అందులకి అమర్చినట్లు ఆ ప్రకటన విడుదల చేసింది.

వెహికిల్ ఏటిట్యూడ్ ప్రోగ్రామర్, రిలే టెడ్ డ్రైవ్స్, ఎలక్ట్రానిక్సు, థ్రస్ట్ వెక్టార్ కంట్రోలు, ఫిన్—టిల్, రియాక్షన్ కంట్రోలు సరికరాలు ఆ రాకెట్‌లో అమర్చి బిడ్డాయి. ప్రయోగానంతరం నవన్నీ సరిగా నే పనిచేస్తున్నాయనిఆ ప్రకటన పేర్కొన్నది.

రాకెట్ నమూనాన్ని కనిపెట్టి ఉండే బాహిమిగాని కేంద్రాలు సేకరించి నమూనా రాన్ని నిపుణులు ఇప్పుడు విశ్లేషిస్తున్నారు రాకెట్ తెడుతున్నమార్గం ముందు అనుకున్న దానికి దగ్గరగానే ఉందని ప్రాథమిక పరిశీలన సలల్ తేలింది. ఉపగ్రహాలను ప్రయోగించే వాహనాలను రూపొందించడంలో భారత దేశం సాధించిన శక్తి సామర్థ్యాలకు ఈ ప్రయోగం ఒక నిదర్శనం అని చెప్పబడుతుంది. ఈ వాహనాన్ని (రాకెట్‌ను) ఎస్. ఎల్. వి—3 అని పిలుస్తున్నారు. భూమికి సమీప కక్ష్యలో ప్రవేశపెట్టే ఉపగ్రహాన్ని 1979లో ఈ వాహనంతో నే ప్రయోగిస్తారు.

కేంద్రం నిర్ణయం: పశ్చిమ బెంగాల్ ధిక్కారం

కలకత్తా, అక్టోబరు 16: దేశం అంతా ధాన్యం, ధాన్యం రవాణాపై నిర్బంధాలను రద్దు చేస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తరువు జారీ చేసినప్పటికీ పశ్చిమ బెంగాల్‌లో సెప్టెంబరు 30వ తేదీన అమలులో ఉన్న నిర్బంధాలన్నీ కొనసాగుతాయి. రాష్ట్ర ప్రభుత్వం మళ్ళీ ఒక ప్రకటన చేసేంతవరకు ఈ నిర్బంధాలు కొనసాగుతాయని, తూ. చ. తప్పకుండా పాటించబడతాయని తెల్పుతూ ఇక్కడ ఒక పత్రికా ప్రకటన వెలువడింది.

కేంద్ర ప్రభుత్వం నిర్బంధాలను రద్దు చేసిందని, కాని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం నిర్బంధాలను కొనసాగించే యావత్తు సమస్యను గురించి కేంద్ర ప్రభుత్వంతో ప్రస్తావించిందని పత్రికా ప్రకటన తెల్పింది.

ఈ సమస్యపై తుది నిర్ణయం జరిగేంతవరకు ధాన్యం, ధాన్యం రవాణాపై అమలులోవున్న నిర్బంధాలన్నీ కొనసాగుతాయని ప్రకటన తెలియజేసింది.

పథకం పునర్విమర్శజరగదు

కలకత్తా అక్టోబరు 16: స్వేచ్ఛా ఆహార మండల పథకం గురించి కేంద్రం పునర్విమర్శన చేసే అవకాశం లేదని వ్యవసాయ—ఇరిగేషన్ శాఖామంత్రి శ్రీ సురజిత్‌సింగ్ బర్నాల నిన్న నిక్కడ విలేకరులతో చెప్పారు.

పి. సి. సి. కార్యనిర్వాహకుల జాబితా 18న ఖరారు కాగలదని ముఖ్యమంత్రి వెల్లడి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబర్ 16: ప్రదేశ్ కాంగ్రెస్ కార్యనిర్వాహక వర్గం, సర్వసభ్య సంఘం సభ్యుల జాబిత కాంగ్రెస్ అధ్యక్షుడు ఆమోదించడానికి, ఇప్పుడు వారు ఆ జాబితాను పరిశీలిస్తున్నారని, మరికొద్ది రోజుల రంగములు, సమస్యలు తీరిన తరువాత ఎల్లుండి ఈ విషయంలో ప్రకటన జరగగలదని, ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నేటిరాత్రి ఇక్కడ చెప్పారు.

పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ దామోదరం సంజీవయ్య ఎల్లుండి ఢిల్లీ నుండి ఇక్కడకు రాగలరని శ్రీ వెంగళరావు చెప్పారు. ఏ. ఐ. సి. సి. సమావేశంలో పాల్గొని నేటిరాత్రి ఢిల్లీనుండి ఇక్కడకు వచ్చిన వెంటనే శ్రీ వెంగళరావు పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ కాంగ్రెస్‌వాదులు సమైక్యంగా వుండవలసిన అవసరంగురించి తాము కల్పుకున్న నాయకులందరికీ చెప్పమని అన్నారు.

ఏ. ఐ. సి. సి. రిక్విజిషన్ సమావేశం గురించి శ్రీమతి గాంధి తమకు ఏమీ చెప్పలేదని ముఖ్యమంత్రి అన్నారు. ఏ. ఐ.సి.సి.లో ఐక్యత తీర్మానం ఆమోదం తర్వాత, అంతర్గత రంగములు, సమస్యలు తీరిన తరువాత ఎల్లుండి ఈ విషయంలో ప్రకటన జరగగలదని, ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నేటిరాత్రి ఇక్కడ చెప్పారు.

పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ దామోదరం సంజీవయ్య ఆదివారం ఢిల్లీ నుండి ఇక్కడకు రాగలరని శ్రీ వెంగళరావు చెప్పారు. ఏ. ఐ. సి. సి. సమావేశంలో పాల్గొని నేటిరాత్రి ఢిల్లీనుండి ఇక్కడకు వచ్చిన వెంటనే శ్రీ వెంగళరావు పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ కాంగ్రెస్‌వాదులు సమైక్యంగా వుండవలసిన అవసరంగురించి తాము కల్పుకున్న నాయకులందరికీ చెప్పమని అన్నారు.

"కాంగ్రెస్ నాయకులు సమైక్యంగా వుండి మాకు సహాయం చేస్తే రక్షణదాన శాసనసభల ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధిస్తుంది. ఇప్పుడున్న వాతావరణాన్ని పాడు చెయ్యకుండావుంటే చాలు" అని శ్రీ వెంగళరావు అన్నారు.

ఏ. ఐ. సి. సి. రిక్విజిషన్ సమావేశం కోసం నిన్న జరిగిన తతంగంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, అసంతృప్తి వర్గం వారు ఏమి పాత్ర వహించినది తమకు తెలియదని శ్రీ వెంగళరావు పేర్కొన్నారు. అయితే వారే కథా లోగడ నాకు తెలియకుండా వెళ్లి శ్రీ బ్రహ్మానందరెడ్డి కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికలో పోటీ చేసి వచ్చారని శ్రీ వెంగళరావు చమత్కారంగా అన్నారు.

తాము మాత్రం అందరితోను కాంగ్రెస్ వారు సమైక్యంగా వుండాలని చెప్పామని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

రక్తదానం ఇచ్చేవారు తెచ్చేతంటా

న్యూఢిల్లీ, అక్టోబరు 16: రక్తాన్ని దానంచెయ్యండి అనే విజ్ఞప్తులతో ఎక్కడచూసినా బోర్డులుకూపిస్తాయి. అయితే కొందరు కొందరు రక్తదానం చేస్తామని వస్తే బాబ్బాబు చెయ్యద్దు అని బతిమాలవలసి వస్తుంది. ముఖ్యంగా సుఖరోగాలు వున్నవారిని వారి రక్తం తీసుకుని ఎక్కిస్తే అధిక శాతం ఎయిడ్స్ రోగికి ఈ కొత్త రోగం సంప్రాప్తించి ఆ తరవాత అతని, లేదా ఆమెనీలాన్ని పరిమంతో శంకించే ప్రమాదం వుంటుంది.

ఇలాంటివారు కలకత్తాలో తిండోపతిండాలుగా పెట్టిగే రక్తదానం పుచ్చుకుని వారికి సహాయ ఇబ్బంది కలిగించే స్తున్నారట.

అన్నీ దానములలో రక్తదానం మిన్న అనుకుని కొంతమంది రక్తదానమే ప్రధానవృత్తిగా స్వీకరించారు. వారు నిజంగా ఆరోగ్యవంతులై తే దానం పుచ్చుకునేవారు ఆనందిస్తారు. కాని వారిలో ఎక్కువమంది లాగుబోతులు, తిరుగుబోతులు వున్నందువల్ల, గొప్ప చిక్కు ఎదురవుతోందని కలకత్తా మెడిసిన్ విద్య పరిశోధనా సంస్థ జరిపిన పరిశీలనలో తేలింది.

రక్తదానమే వృత్తిగా పెట్టుకున్న 102 మందిని ఈ సంస్థ పరిశీలించారు. ఇందులో మూడవవంతు మంది రక్తం పీల్చేవారు, 6 శాతం హిపిన్ (నవాలు), 4శాతం హెపాటిటిస్ వున్న వారట. దాదాపు అందరూ అటు సుత్తుపానీయాలకో ఇతర నూతన ద్రవ్యాలకో అలవాటు పడ్డ బాపతు వారేట.

100 సి. సి. బ్లడ్ ఎక్స్ట్రాక్ట్‌లో 12 గ్రాముల హెమోగ్లోబిన్ వుంటే సాధారణంగా రక్తం పుచ్చుకుంటారు. వారిలో ఈమేరకు హెమోగ్లోబిన్ వున్న వారు 7నుంచి9 శాతంవరకు వున్నారట. వీరిలో ముగ్గురికి అప్పటికి అవసరానికి కావలికి రక్తం అమ్ముకోవడం అప్పటికి పరువుతో బ్రతుకు సజ్జీగం లేదు. వీరు సంవత్సరానికి 15 సార్లు వరకూ ఈ ప్రకారంగా రక్తం అమ్మి సొమ్ము చేసుకుంటున్నారట. వీరిలో నూటికి 97 మందికి పొగాకు, నుత్తుమందులు అల్కహాల్ వగైరా అలవాట్లు వున్నాయి. అంతా పేదవారే.

హిపిన్ వున్నవారు దానం చేసిన రక్తాన్ని 96 గంటలు రిఫ్రిజిరేటర్‌లో వుంచి ఆతరువాత వాడితే రోగికి ప్రమాదం వుండదని శాస్త్రజ్ఞులు చెప్పారు. అయితే నగరంలోని రక్త నిధులలో చాలా వాటికు వచ్చినరక్తాన్ని వచ్చినట్లుగా రోగికి ఎక్కించడం అనేవాటు. తీసివర్చ దానం పుచ్చుకున్న రోగికి హిపిన్ అంటుకునే ప్రమాదం వుంది అని శాస్త్రజ్ఞులు చెప్తున్నారు.

మీరావలో మీ పేషెంట్‌బయటికి చెప్పం అని హామీ ఇచ్చిన మీదటే ఈ రక్తం నుంచి సమాచారాన్ని రాబట్టడం సాధ్యపడింది అని ఈ సంస్థ వారు తెలియజేశారు.

ఈ పరిశోధన వలితాలు శాస్త్రజ్ఞులకు దిగులు కలిగిస్తున్నాయి. ఎందుకంటే—రక్తం అవసరానికి కానాలి అంటే దొరకేది ప్రధానంగా దీనినే వృత్తిగా పెట్టుకున్న ఇటువంటి వారి ద్వారానే. ఈ పరిశీలనలో పర్యవసరిశీలన జరుగకుండా రక్తం తీసుకుంటే అటు ఇచ్చిన వారికి, ఇటు పుచ్చుకున్న వారికీ కూడా వాటా ప్రమాదం వాటిల్లగలదని శాస్త్రజ్ఞులు హెచ్చరించారు.

ప్రస్తుతం వున్న పద్ధతిలో స్వచ్ఛందంగా రక్తదానం చేసే పద్ధతిని ప్రవేశపెట్టడం మంచిదని కూడా తమ పరిశీలనవల్ల అవగతమైనదని వీరు చెప్పారు.

ఇందిర ప్రకటన బాధాకరం: చవాన్

న్యూఢిల్లీ, అక్టోబరు 16: కాంగ్రెస్ పార్టీ నాయకులు జనతా పార్టీ నాయకులతో సంక్షేమ మంత్రివర్గం ఏర్పాటు చేసే లక్ష్యాలను గురించి సంప్రదింపులు జరుపుతున్నారనే వుహాగానాలను గురించి విలేకరులు అడుగకుండానే శ్రీమతి గాంధి బహిరంగంగా ప్రస్తావించటం తమకు చాల బాధ కలిగించిందని కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ నాయకుడు శ్రీ వై. బి. చవాన్ అన్నారు.

ఈ వుహాగానాన్ని పట్టి అబద్ధాలని, నీటి కెరటాలే అధారాలా రేనని ఆయన అన్నారు.

ఈ సందర్భంగా ఒక ప్రకటన చేస్తూ శ్రీ చవాన్ ఇలా అన్నారు. ఏ. ఐ. సి. సి. సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీమతి గాంధి ఈ వుహాగానాలను గురించి ప్రస్తావించినప్పుడు నేను సభలో లేను. కాని ప్రసంగం నాకు గట్టిగా బాధ కలిగించింది. ఈ వుహాగానాలను నేను గట్టిగా ఖండిస్తున్నాను.

వాతావరణం

హైదరాబాదు, అక్టోబరు 16: నగరంలో నేటి వాతావరణం వివరాలు:

గరిష్ఠ ఉష్ణోగ్రత	31	సెం
కనిష్ఠ ఉష్ణోగ్రత	21	సెం
గాలిలో తేమ	53	శాతం

ఇందిర అధ్యక్ష పదవి వద్దనడంలోని కిటుకు

న్యూఢిల్లీ, అక్టోబరు 16: శ్రీమతి ఇందిరా గాంధి నిన్న రాత్రి ఏ. ఐ. సి. సి. సమావేశంలో తాను కాంగ్రెసు అధ్యక్ష పదవిని కోరడంలేదని చెప్పడం కేవలం ఒక ఎత్తుగడ మాత్రమేనని కాంగ్రెసు అధిష్ఠాన వర్గంలోని ఆమె సహచరులు భావిస్తున్నారు.

పార్టీ వ్యవస్థను తన ఆదీనంలోకి తెచ్చుకోవడానికి ఆమె తన పత్రిదూతలను కొనసాగిస్తూనే ఉన్నారని వారు చెబుతున్నారు.

అధ్యక్ష పదవి విషయంలో తన ఉద్దేశాలు ఏమిటో శ్రీమతి గాంధి నిన్న అర్ధరాత్రి వరకూ ఎవరికీ అంతు చిక్కనివ్వలేదు. నిన్న అర్ధరాత్రి కావడానికి కాస్తముందు ఆమె ఒక్కసారిగా తాను అధ్యక్షపదవిని కోరడం లేదంటూ ప్రకటించారు.

ఏ. ఐ. సి. సి. సమావేశంలో మాట్లాడుతూ ఆమె తన సహచరులు నలుగురైదుగురు పెత్తందారుల ముఖాలా తయారై, నిర్ణయాలు చేయడం మొదలు పెట్టిందని తనను శిక్షించడానికి జనతా పార్టీ నాయకులతో కలిసి కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. తనపై తీవ్రమైన ఆరోపణలు చేస్తున్నవారిపై తాను కూడా చెప్పాలనుకుంటే ఎన్నో చెప్పగలనని ఆమె అన్నారు.

అయితే సహచరులపై నేరాలు చెప్పడం మర్యాదకాదని తాను భావిస్తున్నానని ఆమె చెప్పారు. ఆమె నిగూఢంగా చేసిన ఈతిబిరింపును ఆమె సహచరులు అర్థం చేసుకున్నారు.

ఈ ఆరోపణలు, నిగూఢమైన ఈ తిబిరింపును బట్టి కాంగ్రెసు అధ్యక్షపదవినికి తన పోటాటం కొనసాగిస్తానని ఆమె చెబుతున్నట్టు సూచించారు. ఆ నిర్మాణాన్ని కూల్చివేయడం పూర్వం ఏసిన ఫోటోలను శ్రీ మనోహర్ లాల్ శ్రీ రెడ్డికి చూపించారు.

వాటి నిర్మాణాలకు ఉపయోగించిన ఇటుకలను చూచి, ఇవి చాలా గట్టివి. ఇప్పుడులభించే ఇటుకల్లాంటివి కావు అని శ్రీ రెడ్డి తన రికార్డులో రాశారు.

బాహిన్, అక్టోబరు 16: రక్షిత యేమన్ రాజధాని ఏడన్‌లో దారి మళ్లించబడిన పశ్చిమ జర్మనీ విమానం ఈ రాత్రి దిగింది. ఇంతకుముందు సోమాలియా పశ్చిమ ఎండారుణ్యంలో దిగడానికి యేమన్ ప్రభుత్వం నైజర్కెను అనుమతి నిరాకరించింది. పశ్చిమ జర్మనీ, టర్కీలు విడుదలకోసం ఇంటర్పోల్ దేశాల్లో ఉన్నవారిలో ఏడుగురు నైజర్కెను తీర్చాని ఉన్నారు. ఈ సమాచారం ఇంతకుముందు దుబాయ్‌నుండి బయలుదేరింది.

బన్సీలాల్ ఆగడాలకు గురైన ప్రాంతాలు: శ్రీ రెడ్డి తనిఖీ

భివానీ, అక్టోబరు 16: ఒక్కపుడుమంటా సుర్, రెండు దేవాలయాలతో కళకళలాడే ఇక్కడి ప్రదేశాన్ని న్యాయమూర్తి శ్రీ జగన్ మోహనరెడ్డి చూడటానికి ఇక్కడికిలాగా ఆయనకు కనిపించిందట్ల, వాటిని పడగొట్టినప్పుడు కుప్పపోసిన రాళ్ల గుట్టలు, మెరికలు తిరిగిపోయిన ఉక్కుకడ్డీలుమాత్రమే. శ్రీ బన్సీలాల్ పై వచ్చిన లంచీలి లంచాలు వివారణ సందర్భంగా ఆయన అధికారదుర్వినియోగానికి ఎలా పాల్పడ్డారో స్వయంగా చూడటానికి శ్రీ రెడ్డి వేరు ఇక్కడికి వచ్చారు.

తాము చూచినచోటు ఒక్కపుడు ఘంటాఘర్ దేవాలయాలు, సమాధి ఉండేవనడానికి తగిన సాక్ష్యాధారాలు కనిపించినట్లు ఆయన రికార్డులో రాశారు. ఘంటాఘర్ పురాతన ఉండని సాక్ష్యాధారాలు ఆయనకు కనిపించాలు.

తమ పరిశీలనాంశాలకు సంబంధించిన ఈ వివరాలన్ని పరిశీలిస్తూ ఆయన ఇక్కడ రెండు గంటలకు పైగా గడిపారు.

ఏవో రాళ్ళని చెట్లు తప్ప ఆయనచూచిందల్ల రాళ్ళు, రప్పలకుప్పలే. అచోటంతా ఇప్పుడు ఎడారిగా ఉంటుంది ఆయన గమనించారు. ఈ సమయం కూడా ఆయన రికార్డులో నమోదుచేశారు. రాజీనామా లన్నలాన్ని దిగి రేపు ఢిల్లీకాని శ్రీ మనోహర్‌లాల్ ఇప్పుడేయబడింది. ఆ నాలుగేకరాల స్థలాన్ని ఆయన శ్రీ రెడ్డికి చూపించారు. ఘంటాఘర్ శివ, రామచంద్రస్వామి దేవాలయాలుండే చోట్లను ఆయన చూచారు. ఆ నిర్మాణాన్ని కూల్చివేయక పూర్వం ఏసిన ఫోటోలను శ్రీ మనోహర్ లాల్ శ్రీ రెడ్డికి చూపించారు.

వాటి నిర్మాణాలకు ఉపయోగించిన ఇటుకలను చూచి, ఇవి చాలా గట్టివి. ఇప్పుడులభించే ఇటుకల్లాంటివి కావు అని శ్రీ రెడ్డి తన రికార్డులో రాశారు.

మురార్జీ, చరణ్ ప్రభృతులపై కోర్టు ధిక్కార నేరారోపణ

న్యూఢిల్లీ, అక్టోబరు 16: కేంద్ర ప్రభుత్వం, ప్రధాని మురార్జీ దేశాయ్, రక్షణ, వ్యవహారాల మంత్రి శ్రీ చరణ్‌సింగ్ తదితరులు కోర్టును ధిక్కరించారని, సుప్రీం కోర్టు దుర్వినియోగం చేశారని ఆరోపిస్తూ ఢిల్లీ హైకోర్టులో ఒక పిటిషన్ దాఖలు చేయబడింది.

ఈ పిటిషన్‌ను ఉత్తరప్రదేశ్‌కు చెందిన కాంగ్రెసు కార్యకర్త శ్రీ ఏకపతి త్రిపాఠీ దాఖలు చేశారు. కేంద్ర ఆరోగ్యమంత్రి శ్రీ రాజనారాయణ, శ్రీ జె. బి. కృపలానీ, కేంద్ర దర్యాప్తు సంస్థపై కూడా నేరాలు ఆరోపింపబడ్డాయి. కోర్టు ధిక్కార నేరానికి వీరిపై కోర్టు వ్యవహారాన్ని నడిపించాలని, వారిని శిక్షించాలని పిటిషనర్ దారు హైకోర్టును కోరారు.

ముద్దాయిలు చట్టాన్ని దుర్వినియోగం చేశారని, కాంగ్రెసు పార్టీని లక్ష్యపెట్టాలు చేయడం, పార్టీకి హాని కలిగించడం, పార్టీని నాశనం చేయడం వారి అంతిమ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధిని అరెస్టు చేయడం, ఆ పార్టీని ధిక్కరించడం, అనేక విధాలుగా దుర్వినియోగం చేయడమేనని ఆయన అన్నారు. ఇది పౌర కమిషన్‌ను కూడా ధిక్కరించడమేనని ఆయన తెల్పారు.

శ్రీమతి గాంధి ప్రధాని పదవికి వచ్చిన వాటినుండి దేశంలో రాజకీయ పక్షాల చరిత్ర ఏ విధంగా ఉన్నదీ వివరిస్తూ, శ్రీమతి గాంధి పైన, కాంగ్రెసుపైన ప్రస్తుత ప్రభుత్వ చర్య రాజకీయ కక్ష తప్పు మరేమీకాదని ఆయన ఆరోపించారు.

జనతాపార్టీ నాయకులు, ప్రభుత్వ సభ్యులు చెప్పిన ప్రకటనలు, వారు వెలిబుచ్చుతున్న అభిప్రాయాలు ఈ కేసులో కోర్టు ఏం చేయాలో సంకోచంగా చెప్పడానికే నని, ఇది కోర్టు నిర్ణయాలలో జోక్యం కలిగించుకోడమేనని ఆయన అన్నారు.

దేశీయాంగమంత్రి శ్రీ చరణ్‌సింగ్‌చరణలు కాంగ్రెసుపార్టీ నాయకురాలైన శ్రీమతి గాంధిపై కక్ష సాధించడానికే ఉద్దేశించబడ్డాయని ఆయన చెప్పారు. కేంద్ర ప్రభుత్వం తొమ్మిది రాష్ట్ర శాసన సభలను రద్దు చేసిన వెంటనే మంత్రి శ్రీమతి గాంధి ఈ మంత్రి వర్గాన్ని మాత్రమే (1970 లో శ్రీ జగన్ సింగ్ ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రిగా పని చేశారు) బర్తరఫ్ చేశారని, తాను ఒకే దెబ్బతో తొమ్మిది మంత్రి వర్గాలను బర్తరఫ్ చేశానని ఆయన అన్నారని పిటిషనర్‌దారు తెల్పారు.

ఈ రాష్ట్రాల శాసన సభలను రద్దు చేయడం శ్రీ జె. పి. కృపలానీ, శ్రీ జయప్రకాశ్ నారాయణ్ పిలుపుపై జరిగిందని శ్రీ నారాయణ్ రాజ్యాంగానికి లభితమైన అధికార కేంద్రంగా పని చేస్తున్నారని ఆయన ఆరోపించారు.

శ్రీమతి గాంధి పలుకుబడి పెరిగిపోతూ వస్తున్నందువల్ల శ్రీ సింగ్ ఆమెను ఎలాగైనా సరే అణచివేయాలని కేంద్ర దర్యాప్తు సంస్థకు ఉత్తరువు చేశారని ఆయన తెల్పారు.

శ్రీమతి గాంధి విడుదలపై తర్వాత కూడా జనతాపార్టీ నాయకులు న్యాయ నిర్వహణకు హానికరమైన ప్రకటనలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు.

పిటిషన్‌ను శ్రీ త్రిపాఠీ తరపు న్యాయవాది శ్రీ యోగీశ్వర్ ప్రసాద్ నిన్న హైకోర్టులో దాఖలు చేశారు.

కోరు ధిక్కారం చేయలేదు: మురార్జీ

లూమ్ముదాబాదు, అక్టోబరు 16: పూర్వ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధిని విడుదల చేస్తూ ఒక ఢిల్లీ కోర్టు జారీ చేసిన ఉత్తర్వుల్లో తాము చేసిన వ్యాఖ్యలు కోర్టు ధిక్కారం క్రిందికి రావని ప్రధాని శ్రీ మురార్జీ దేశాయ్ అన్నారు.

ఇక్కడ జరిగిన జనతా పార్టీ కార్యకర్తల రాష్ట్ర స్థాయి సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ దేశాయ్ గుజరాత్ హైకోర్టుకు చెందిన న్యాయమూర్తి శ్రీ పి. ఎ. దేశాయ్ సుప్రీంకోర్టుకు ప్రమోషన్ చేయటాన్ని మూడ సమర్థించారు. ఈ నిర్ణయం ప్రభుత్వ నిర్ణయం కాదని, సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి మరి ఇద్దరు న్యాయమూర్తులతో చర్చించి చేసిన సిఫార్సు అని అన్నారు. సిఫార్సును ఆమోదించటం తప్ప ప్రభుత్వం ఈ నియామకంలో ఎంత మాత్రం జోక్యం కలుగజేసుకోలేదని ఆయన వివరించారు.

గుండ్లవాగు, సాతనాల ప్రాజెక్టులకు ఆమోదం

న్యూఢిల్లీ, అక్టోబరు 16: ఆంధ్రప్రదేశ్‌లోని గుండ్లవాగు, సాతనాల మధ్యతరహా గాలి సేవన్ ప్రాజెక్టులకు ప్రణాళికాసంఘం ఆమోదాన్ని తెల్పింది.

గుండ్లవాగు ప్రాజెక్టు ఖమ్మం జిల్లాలో ఉన్నది. దీనికి రు. 116 లక్షలు ఖర్చవుతుందని అంచనా. ఈ ప్రాజెక్టుక్రింద 5.8 మెగావాట్ల పవరు పుట్టడానికి నిర్మాణ జరుగుతుందని అధికార ప్రకటన తెల్పుతున్నది. ఏటా 1052 హెక్టార్లకు నీటి సౌకర్యం చేయడానికి వీలుకలుగుతుంది. ఇందులో 809 హెక్టార్లలో వరి సాగు చేయబడుతుంది. నీటిపారుదల శక్తి 130 శాతం ఉంటుంది. ఈ ప్రాజెక్టు తెలంగాణా ప్రాంతంలోని గిరిజన ప్రాంతాలకు ఉపయోగకరంగా ఉంటుంది.

అదిలాబాదు జిల్లాలో అమలుపరచబడే పాతనాల ప్రాజెక్టుకు రు. 321.6లక్షలు ఖర్చవుతుందని అంచనా. ఏటా 7770 హెక్టార్లకు నీటి సౌకర్యం చేయవచ్చును. ఇందులో 2590 హెక్టార్లలో వరి, 5180 హెక్టార్లలో వత్తి పండించబడుతుంది.

మద్యనిషేధం, అస్పృశ్యతనివారణ అవశ్యకత: ప్రధాని శ్రీ మురార్జీ వివరణ

అహమ్మదాబాదు, అక్టోబరు 16: దేశంలో మద్యనిషేధాన్ని పూర్తిగా అమలు చేయాలన్న తమ దృఢనిశ్చయాన్ని ప్రధాని శ్రీ మురార్జీ దేశాయ్ నేడిక్కడ పునరుద్ఘాటించారు. 'నాషాబందీ మండల్' సభ్యులు సమావేశంలో ప్రసంగిస్తూ "ప్రజాసంక్షేమానికి సంబంధించిన ఈ కార్య ఏమైనా సరే 4 సంవత్సరాలలో పూర్తి కావాల్సి ఉంది. నా ప్రాణాన్ని కూడా లెక్కచేయకుండా నేనీ పని చేసి తీరుతాను అని ఆయన అన్నారు.

మద్యనిషేధం ఎక్కువగా సాగే ప్రాంతాలను ఎన్నుకుని దానికి అలవాటు పడ్డ వారికి అందుబాటులో పచ్చే పట్టాలను గురించి కార్యకర్తలు నన్ను చెప్పారు. మద్యనిషేధ చట్టం నిబంధనలు ఉల్లంఘించే వారిని కనిపెట్టి ఆ విషయాన్ని వారు అధికారులకు తెలియ చేస్తూ ఉండాలి అని కూడా వారికి సూచించారు.

ధార్మిక వర్గాలలో ఈ దురలవాటు కొంత తగ్గింది. అయితే సంపన్నకుటుంబాలలో ఇది ప్రబలింది అని శ్రీ దేశాయ్ అన్నారు. మద్యపాన కేంద్రాలపట్ల దానికి స్వతంత్రంగా పికెటింగు జరపమని కార్యకర్తలను ఆయన కోరారు. అవసరమైతే తాము తాము అందరూ పిల్గొంటామన్నారు.

దేశంలో పత్రికా రచయితల్లో 95శాతం మంది మద్యనిషేధానికి అలవాటు పడ్డవారే అందు వల్లనే దీనికి పత్రికలలో మంచి ప్రచారం లభించడం లేదు అన్నారు. "నా మంత్రివర్గం సంప్రతులలో కొందరి స్థితికూడా అంత ప్రోత్సాహకరంగా లేదు. పూర్తి మద్యనిషేధం అనుటను వారు వ్యతిరేకిస్తున్నారు. ఢిల్లీలో మద్యనిషేధం ప్రవేశ పెట్టబడినప్పుడు కనీసం కల్లునన్న అనుమతించమని కొందరు మంత్రులు కోరారు. చెప్పారు.

మద్యపానం ఎక్కువగా సాగే ప్రాంతాలను ఎన్నుకుని దానికి అలవాటు పడ్డ వారికి అందుబాటులో పచ్చే పట్టాలను గురించి కార్యకర్తలు నన్ను చెప్పారు. మద్యనిషేధ చట్టం నిబంధనలు ఉల్లంఘించే వారిని కనిపెట్టి ఆ విషయాన్ని వారు అధికారులకు తెలియ చేస్తూ ఉండాలి అని కూడా వారికి సూచించారు.

ధార్మిక వర్గాలలో ఈ దురలవాటు కొంత తగ్గింది. అయితే సంపన్నకుటుంబాలలో ఇది ప్రబలింది అని శ్రీ దేశాయ్ అన్నారు. మద్యపాన కేంద్రాలపట్ల దానికి స్వతంత్రంగా పికెటింగు జరపమని కార్యకర్తలను ఆయన కోరారు. అవసరమైతే తాము తాము అందరూ పిల్గొంటామన్నారు.

జనతాపార్టీ రాష్ట్ర స్థాయి సదస్సులో ప్రసంగిస్తూ శ్రీ దేశాయ్ అన్నారు. పార్టీలో ఈ లభిప్రాయ భేదాలే లేకపోతే ప్రభుత్వం "సమర్థంగా" పనిచేయదన్నారు.

అయితే పార్టీ నాయకులు తమ ఈ అభిప్రాయ భేదాలను బహిరంగంగా ప్రకటించారని సలహా ఇచ్చారు. జనతాలో నిలిచిన మొదటి 5 సంవత్సరాలూ ఒకదానితో మరొకటి పోటాపోటీ కుంటూ 30 సంవత్సరాలు గడిపిన ఒకటి అయినాయి. అంతమాత్రాన నారి కుప్ప అలవాట్లు వెంటనే పోతాయా? అందుకు కొంతకాలం పడుతుందని ఆయన చెప్పారు. "మరి కొద్ది నెలలపాటు జనతా పార్టీ మరింత బలపడగలదు. ఈ విషయంలో నేను ఆశావాదిని" అన్నారాయన.

అమృతసర్‌లో రాష్ట్రపతి

అమృత్‌సర్, అక్టోబరు 16: రాష్ట్రపతి శ్రీ సంజీవరెడ్డి శ్రీ జగన్‌నుంచి ఇక్కడికి ఇవాళ పాయంత్రం వచ్చారు. భారత వైమానిక దళ విమానం "రాజదూత్" నుంచి ఆయన దిగగానే ఆయనకు ఘనమైన స్వాగతం ఇవ్వబడింది. రాష్ట్రపతి వెంట వారి కుటుంబ సభ్యులు కూడా ఉన్నారు.

"కల్లు పూనండోయ్ బాబు"

ఖమ్మం, అక్టోబరు 16: శ్రీ జయప్రకాశ్ నారాయణ్ జన్మదినోత్సవంనాడు 150మంది స్థానిక హరిజనులు కల్లూ సారాయి తాకమని శ

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ పైథాలజీ
ఉస్మానియా మెడికల్ కాలేజి
హైదరాబాద్ - 500001. (ఆం. ప్ర.)

నోటిఫికేషన్

1977—78 సంవత్సరమువందు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ పైథాలజీ, ఉస్మానియా మెడికల్ కాలేజి, హైదరాబాదు యొక్క డెంటల్ వింగ్‌నందు పి. పి. సి. బి. డి. ఎస్. కోర్సులయందు ప్రవేశమునకై ఆసక్తిగల అభ్యర్థులు నుండి యీ క్రింద తెలుపబడిన విధమైన ఫారములలో దరఖాస్తులు కోరబడుచున్నవి.

పి. పి. సి./బి. డి. ఎస్. కోర్సులందు అభ్యర్థులు ప్రవేశించుటకై గల మొత్తం సీట్లు (32). ఇందులో భారత ప్రభుత్వముచే ప్రతిపాదించిన అభ్యర్థులకై రిజర్వు చేయు సీట్లు: 8.

మంజూరైన సీట్లలో భారత ప్రభుత్వముచే ప్రతిపాదించిన అభ్యర్థులకు కేటాయించిన (8) సీట్లు పోగా మిగిలిన 85 శాతం సీట్లు (1) ఆంధ్ర మరియు నాగార్జున యూనివర్సిటీ, ఉస్మానియా మరియు కాకతీయ యూనివర్సిటీ. (3) శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీ ప్రాంతములకు చెందిన స్థానిక అభ్యర్థులకు వరుసగా 42:36:22 శాతాలు కేటాయించబడును.

ఈ మూడు స్థానిక ప్రాంతములకు చెందిన అభ్యర్థులకు రిజర్వు చేయబడిన సీట్లు యీ క్రింది విధంగా వుండగలవు.

ఆంధ్ర మరియు నాగార్జున యూనివర్సిటీ ప్రాంతం.	9 సీట్లు
ఉస్మానియా మరియు కాకతీయ యూనివర్సిటీ ప్రాంతం.	7 "
శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీ ప్రాంతము.	5 "
పరిరంగ పోటీల్లో భర్తీ చేయబడు రిజర్వు చేయబడిన సీట్లు.	3 "
	24 సీట్లు

స్థానిక ప్రాంతం :

(ఎ) రాష్ట్రమునందు శ్రీకాకుళం, విశాఖపట్నం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు, మరియు ప్రకాశం జిల్లాలు (ఆంధ్ర మరియు నాగార్జున యూనివర్సిటీ 3 ప్రాంతం) గల భాగం ఒక స్థానిక ప్రాంతంగా భావించబడును.

(బి) రాష్ట్రమునందు అదిలాబాద్, హైదరాబాద్ (జంటనగరాలు వేర) నల్గొండ, ఖమ్మం, మెదక్, మహబూబ్‌నగర్, వరంగల్, విజాయాబాద, మరియు నల్గొండ జిల్లాలు (ఉస్మానియా మరియు కాకతీయ యూనివర్సిటీ ప్రాంతం) గల భాగం ఒక స్థానిక ప్రాంతంగా భావించబడును.

(సి) రాష్ట్రమునందు అనంతపూరు, కర్నూలు, చిత్తూరు, కడప మరియు నెల్లూరు జిల్లాలు (శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీ ప్రాంతం) గల భాగం ఒక స్థానిక ప్రాంతంగా భావించబడు విధానం.

స్థానిక అభ్యర్థులు :

1. ప్రవేశమునకై అభ్యర్థులు స్థానిక ప్రాంతమునకు సంబంధించిన స్థానిక అభ్యర్థులుగా భావించబడు విధానం.

(ఎ) అభ్యర్థి స్థానిక ప్రాంతమునకు చెందిన విద్యాసంస్థ తేక విద్యా సంస్థలయందు అతడు పోజరైన ఆఖరు విద్యా సంవత్సరముతోపాటే పరునగా వాలుగేండ్ల కాలంనకు తక్కువ కాకుండా చదివి యుండవలెను. తేదీ కారణం విధ్రే నా టికి అతడు తగిన అర్హత విద్యు పరీక్షకు ప్రథమ దపాగా పోజరైనా సరే, లేదా

(బి) తగిన అర్హత విద్యు పరీక్షకు అతడు పోజరైన ఆఖరు విద్యా సంవత్సరముతో పాటే వరుగున క్రమముగా నైన సంవత్సరములో పూర్తిగాగాని లేదా ఏ భాగంగాని లేదా కారణం ఏదైనప్పటికి ప్రథమ దపాగా పోజరై యుండి, అతడు ఏ విద్యా సంవత్సరమునందు] చదువకపోయినయెడల తగిన అర్హతవిద్యు పరీక్షకు పోజరైన లేదా అనవరమును బట్టి ప్రథమదపాగా పోజరైన సంవత్సరం మొదలుకొని గత వాలుగేండ్ల కాలమునకు తక్కువ కాకుండ నివసించి యున్నట్లుండవలెను.

2. ఉస్మానియా విశ్వవిద్యాలయమునకు అభ్యర్థి ప్రవేశమునకు స్థానిక ప్రాంతమునకు చెందిన స్థానిక అభ్యర్థిగా పరిగణింపబడును. అనగా:

(ఎ) అతడు రాష్ట్రమునందు గల సంస్థలందు తగిన అర్హత విద్యు పరీక్షకు పోజరైన విద్యా సంవత్సరముతో పాటు 7 యేండ్లకు తక్కువకాని కాలమునకు వరే కారణం ఏదైనప్పటికి ప్రథమ దపాగా పోజరైనను యీ క్రింది వాటికి సంబంధించి అతడు స్థానిక అభ్యర్థిగా భావించబడును.

1. పై పరచెప్పిన 7 యేండ్ల కాలమునందు గరిష్ఠ కాలం ఏ ప్రాంతమునందు నివసించి యున్నయెడల అది స్థానిక ప్రాంతంగా భావించబడును.
2. అతడు రెండు లేక అంతకు ఎక్కువ స్థానిక ప్రాంతములలో సమాన కాలం నివసించి యున్నయెడల అతడు ఆఖరుసారి పోజరైన కాలమునందు నివసించిన ప్రాంతము స్థానిక ప్రాంతము.

(బి) తగిన అర్హతవిద్యు పరీక్షకు పోజరైన ఆఖరు సంవత్సరముతో పాటే క్రమముగా ఏడు యేండ్ల కాలమునందు పూర్తిగాగాని, లేదా ఒక భాగంగాని లేదా అనవరమును బట్టి ప్రథమ దపాగా పోజరైనను అతడు స్థానిక ప్రాంతమునందలి విద్యా సంస్థలందు విద్య నభ్యసించక పోయినను అతడు పై పరచెప్పిన 7 యేండ్ల కాలములో రాష్ట్రమునందు నివసించియున్న యెడల యీ క్రింది నియమములచే అతడు నివాస స్థానిక అభ్యర్థిగా భావించబడును.

1. అతడు పై పరచెప్పిన యేడు సంవత్సరాలలో గరిష్ఠ కాలం ఎక్కడ నివసించి యున్నాడో, అది స్థానిక ప్రాంతము.
2. అతడు పై పరచెప్పిన 7 యేండ్ల కాలమునందు రెండు లేక ఎక్కువ సమాన కాలములు స్థానిక ప్రాంతములందు నివసించియున్నయెడల, అతడు ఆఖరుసారి నివసించినది అతని స్థానిక ప్రాంతముగా భావించబడును.

పెడ్యూలు కులములు / పెడ్యూలు తెగలు మరియు వెనుకబడిన తరగతుల వారికి రిజర్వేషనులు :

సీట్లయందు 14 శాతం, 4 శాతం మరియు 25 శాతం సీట్లు వరుసగా పెడ్యూలు కులములు, పెడ్యూలు తెగలు మరియు వెనుకబడిన తరగతుల వారికి రిజర్వు చేయబడినవి.

స్త్రీ అభ్యర్థినులు :

స్త్రీ అభ్యర్థినులకు ఎవిదమైన సీట్లు రిజర్వేషన్ లేదు. వారు ప్రతిభనందు పురుషులతో పాటే పడబడి యుండును.

వయోపరిమితి :

(ఎ) తేది 31 డిశంబరు 1977 నాటికి అభ్యర్థులు 16 యేండ్లు పూర్తియై యుండి మరియు 22 యేండ్లు నిండియుండరాదు.

(బి) పెడ్యూలు కులములు మరియు పెడ్యూలు తెగల అభ్యర్థులకు వయోపరిమితి మూడు యేండ్లవరకు పొడిగింపబడును.

(సి) ఎట్టి పరిస్థితులలోను నిబంధన సడలింపు ఇవ్వబడదు. వయస్సుకు సంబంధించిన పరతులు సంతృప్తిపరచని దరఖాస్తులు పరిశీలింపబడవు.

విద్యార్హతలు :

అభ్యర్థులు కనీస విద్యార్హతయైన ఇంటర్మీడియెట్, ఇండియన్ మ్యాట్రిక్ సర్టిఫికేట్ మరియు ఆల్ ఇండియా హయర్ సెకండరీ సర్టిఫికేట్ పద్ధ వాటికి సమానమైన పరీక్షలు లేదా ఫి. యు. సి. లేదు ఉస్మానియా యూనివర్సిటీ ప్రాంతమునందు పొందియుండినయెడల ప్రవేశమునకు అర్హులు. అయితే వారు:—

1. పై అర్హతలకన్న పరీక్షలందు అభ్యర్థులు లు ఫిజిక్స్ పైన్సులు మరియు బయోలాజికల్ పైన్సులు తప్పక చదివి యుండి, పరీక్ష నుత్తీర్ణులై యుండవలెను.
2. అభ్యర్థులు ఆర్ట్ సబ్జెక్టులు ఒక్కటి ఒక సమానంగా ఉత్తీర్ణులై యుండవలెను.
3. ఒకే పరీక్షలో పూర్తిగాని పాయిలు యనగా అన్ని గ్రూపులయొక్క అన్ని సబ్జెక్టులో ఒకేసారి ఉత్తీర్ణులై పొందియుండవలెను. మొదటి దపా పరీక్షలో పొందనవసరంలేదు.
4. అభ్యర్థులు వారి అర్హత విద్యు పరీక్షయందు ఫిజిక్స్ మరియు బయోలాజికల్ పైన్సులు రేటి 50 శాతం మార్కులు పొందియుండవలెను.
5. పెడ్యూలు కులములు, మరియు పెడ్యూలు తెగకు చెందిన అభ్యర్థులు వారి అర్హత విద్యు పరీక్షనందు ఫిజిక్స్ మరియు బయోలాజికల్ పైన్సులు రేటి 45 శాతం మార్కులను తక్కువ పొందియుండరాదు.

దరఖాస్తు ఫారములు స్వయంగా తేది 14, అక్టోబర్ 1977 నుండి యీ క్రింది సంతకందారునికి నుండి రు. 5 లకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ నందు లేక ప్రభుత్వ ఖజానా యందు "051 Stationery and Printing — Sale of Gazette etc" అను హెడ్ ఆఫ్ అకౌంట్లు నందు చెల్లించి పొందిన చలానా దాఖలు పర్చి పొందవచ్చును. పోస్టు ద్వారా పొందగోరు అభ్యర్థులు పై చలానాతో పాటు స్వంత చిరునామా వ్రాసిన 25.4 సెం. మీ. X 10.16 సెం. మీ. పరిమాణం గల కవరునకు రు. 2—50 పైసలు విలువ గల స్టాంపులు అంటించి పంపి పొందవచ్చును. అభ్యర్థన ఉత్తరమునందు అభ్యర్థి యొక్క పూర్తి పేరు మరియు చిరునామా వ్రాయబడి వుండవలెను.

దక్షిణాదిన జనతా విజయం తథ్యం: అదవానీ జోస్యం

సిమ్లా, అక్టోబరు 16: వచ్చే శాసన సభ ఎన్నికలలో జనతాపార్టీ ఏలుగు దక్షిణాది రాష్ట్రాలలో, మహారాష్ట్రలో అఖండ విజయాన్ని సాధిస్తుందని ప్రధాన సమాచార శాఖ మంత్రి శ్రీ ఎల్. కె. అద్వానీ ప్రకటించారు.

ఆయన పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ, లోక్‌సభ ఎన్నికలలో ఆ రాష్ట్రాలలో జనతాపార్టీ నోడిపోవడానికి కారణం ఒక్క తమిళనాడులోతప్ప మిగిలిన రాష్ట్రాలలో బలమైన ప్రతిపక్ష మేగా లేకపోవడమేనని తెల్పారు. ఎమిలినదులో పాత కాంగ్రెసుకు కొంత బలం ఉన్నదని ఆయన చెప్పారు.

ఈ కారణంవల్ల పార్టీ జతీయ ప్రత్యామ్నాయంగా నిలబడగలదన్న నమ్మకం ఎవరికీ కలగలేదు. అప్పటికీ, ఇప్పటికీ నేరిసీ తులు మారాయి. జనతాపార్టీ కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ఇతర రాష్ట్రాలలో జరిగిన శాసనసభ ఎన్నికలలో విజయాన్ని సాధించింది. అందువల్ల ప్రస్తుతం పార్టీపట్ల విశ్వాసం ఏర్పడింది. పార్టీ తన ఎన్నికల వాగ్దానాలు నెరవేర్చడానికి పలు చర్యలను తీసుకున్నది. శ్రీఅద్వా ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ దేశంలో ఈసారికి రెండు పార్టీల వ్యవస్థ ఏర్పడుతుందని, మొత్తం పోటీలలో ఎనభై శాతమంది రెండు రాజకీయ పక్షాల మధ్య విభజితమవబడి ఉన్నారని తెల్పారు.

'నవాదార్' భవితవ్యంపై ఏర్పాటు చేయబడిన మంత్రివర్గ ఉపసంఘం ఒకసారి కాని అంతగా ఎక్కువైతే రెండుసార్లు కాని సమావేశమై నివేదికను తయారు చేస్తుందని మంత్రి చెప్పారు.

నివేదిక వచ్చే పార్లమెంటు సమావేశాలకు ముందే పూర్తవుతుందని విత్తమంత్రి ఆయన తెలియజేశారు. అప్పుడు అవసరమైతే ప్రాధాన్యత నంతే త్వరలో శాసన సంబంధమైన చర్యలు తీసుకోవడానికి వీలవుతుందని ఆయన తెల్పారు.

ఆకాశవాణి, దూరదర్శన్ కార్యనిర్వాహక సూత్రాల ప్రకారం వార్తా సంస్థలకు సంబంధించిన కట్టుబాటు ఉన్నదని ఆయన అంగీకరించారు. అయితే వార్తాసంస్థలకు ప్రాంతాలు ఇవ్వడానికి ప్రభుత్వం సుముఖంగాలేదని ఆయన తెల్పారు.

కుష్ఠురోగులపునరావాసనిధికై ఖమ్మంలో ఊరేగింపు

ఖమ్మం అక్టోబరు 14: హిందూజాతీయ నివారణ సంఘం జిల్లాశాఖ ఆధ్వర్యంలో నిన్న ఖమ్మం పట్టణంలో కుష్ఠురోగుల పునరావాస నిధి సేకరణకై పురజనుల దృష్టినాకర్షించే నిమిత్తం ఇటీవల పురప్రముఖులు, ఉద్యోగులు పత్రికా విలేఖరులు, మహిళలు బ్రహ్మాండమైన పూరేగింపు జరిపారు. ఈ పూరేగింపుకు జిల్లా కలెక్టరు (శ్రీ యస్. మెర్సీ (కు. వి. నారణ సంఘ గౌరవాధ్యక్షులు) అధ్యక్షం వహించారు.

ఊరేగింపులో కుష్ఠురోగులు కూడా పాల్గొనడం విశేషం కుష్ఠువ్యాధి అనివార్యమైన భయంకర వ్యాధి" అనే భావనపైన భావాన్ని విశ్వాసాన్ని ప్రజలకి తొలగించి చేయడమే దీని లక్ష్యం. ప్రభుత్వడాక్టర్లు, ప్రైవేటు డాక్టర్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

పార్లమెంటు సభ్యులు శ్రీ జె. కొండలరావు, శాసన సభ్యులు శ్రీ కత్తుల శాంతయ్య, జిల్లా కాంగ్రెస్ ఈ ఉపాధ్యక్షులు శ్రీ హిరా బాబ్ వెనాయిగా ఖమ్మం వ్యవసాయ అభివృద్ధి బ్యాంకు అధ్యక్షులు శ్రీ శాఖమూరి లక్ష్మి నరసయ్య, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ శ్రీ ఆర్. భువన సుందరరెడ్డి ప్రభృతులు కూడా కార్యక్రమంలోపాల్గొన్నారు. (స్వ. వి.)

పాండిచేరిలో మద్యనిషేధం అమలు: ముఖ్యమంత్రి వివరణ

విత్తూరు, అక్టోబర్ 16: దేశంలో సంపూర్ణ మద్యనిషేధం అమలు జరిగినపుడు తమ ప్రభుత్వం కూడా దానిని అమలు పరుస్తుందని కేంద్ర పాలిత ప్రాంతమైన పాండిచేరి ముఖ్యమంత్రి శ్రీ ఎస్. రామస్వామి ఇక్కడ చెప్పారు. ఆట్టడుగున వున్న పేద వర్గాల కనీస అవసరాలు కలుగజేసేందుకు అధికారులతో కూడిన ఒక సంఘాన్ని త్వరలో ఏర్పాటు చేయబోతున్నట్లు ఆయన చెప్పారు.

ఆదివారం రేసుల పలితాలు

హైదరాబాదు, అక్టోబరు 16: ఆదివారం శుక్రవాడ జరిగిన రేసుల పలితాలు క్రింది విధంగా ఉన్నాయి:

మొదటిరేసు:— 1. సెంచురీప్రిన్స్ (స్వారా) 2. రాయల్ బాంక్ (కదన్‌సింగ్) 3. జజీ ఎన్ (యూనస్‌ఖాన్).
వి: రు. 26. ప్లే: రు. 9, రు. 6. షో: రు. 82, క్వి: రు. 15.

రెండవరేసు:— 1. అరబెస్ క్యూ (ఎస్. లాల్) 2. బాలూడ (టి. విఠల్) 3. పాంకీర్తి (సుబ్బారావు ఖాన్)
వి: రు. 46, ప్లే: రు. 8, రు. 9, రు. 10, షో: రు. 285. క్వి: రు. 85.

మూడవ రేసు:— 1. క్రీస్ట్ పెరర్స్ (ఎస్. లాల్). 2. ఇట్టిశ్రీ (సమర్‌సింగ్) 3. భాగ్యలక్ష్మి (ఉమేష్).
వి: రు. 37. ప్లే: రు. 12, రు. 10, రు. 12. షో: రు. 150. క్వి: రు. 78.

నాలుగవరేసు:— 1. పరెవర్ యువర్స్ (కరన్‌సింగ్) 2. ది ప్రెసిడెంట్ (ఎ. భార్వాల్) 3. లూసిలో (సమర్ సింగ్)
వి: రు. 8. ప్లే: రు. 6, రు. 8. షో: రు. 19. క్వి: రు. 7.

ఐదవరేసు:— 1. స్టీట్స్‌మన్ (ఎ. మార్వాల్) 2. లాయల్ రోమన్ (స్వారా) 3. రీగల్ ఖన్ (ఎల్. మార్వాల్)
వి: రు. 20. ప్లే: రు. 8, రు. 31, రు. 10. షో: రు. 383. క్వి: రు. 213.

ఆరవరేసు:— 1. స్టార్ లిక్ (యస్.విఠల్) 2. వన్‌ప్లస్ (బి. వెంకటేశ్) 3. రెడ్ పాత్ (యూనస్ ఖాన్)
వి: రు. 27. ప్లే: రు. 9, రు. 11, రు. 8. షో: రు. 205. క్వి: రు. 76.

జాక్‌పాట్: రు. 1,60,152. కన్సొలేషన్: రు. 1372. ట్రిబుల్: రు. 382.
మొదటి తరగతి: రు. 1138. రెండవ తరగతి: రు. 2473.

'అధికోత్పత్తికై రైతులకు అన్ని విధాల సహాయం'

కర్నూలు, అక్టోబరు 16: ఉత్పత్తి అధికం చేసేందుకు, పొలాలలో ఎలుకలను నిర్మూలించేందుకు, పొలాలలో చల్లే క్రిమి సంహారక మందులు, పైప్రిల్ విత్తనాలు వగైరా యీ యంత్రాలలో రైతులకు అన్నివిధాల సహాయం అందజేయాలని ఇటీవల ఇక్కడ జరిగిన వివిధ సర్వాంశాల సమావేశం తెలియజేసింది. నందల వికాసాధికారి శ్రీ ఎం. వి. శ్రీనారెడ్డి యీసమావేశానికి అధ్యక్షత వహించారు.

కలెక్టరు, గార్లదిన్నె పురం మరియు నందికొట్కూరు నియోజకవర్గాలకు రు. 12 వేల మంజూరు అయినాయి. ఏమనుపుల, వందన పల్లి, గార్లదిన్నె పురం, జోలాపురం, మడిరెడ్డిపల్లి గ్రామాలకు చెందిన 70 మంది పన్నుకారు రైతులకు 70 పాడి పశువులను అందజేయటం జరిగిందని ఆయన చెప్పారు. బొత్తలపెంచకేంద్రాలను పోటువల్లపురం గ్రామానికి చెందిన పన్నుకారు రైతులకు పంపిణీ చేయటం జరిగిందని శ్రీ రెడ్డి తెలిపారు. (స్వ. వి.)

శ్రీమతిగాంధి తిరిగి అరెస్టు కావచ్చు: శ్రీ కాశిక్ వివరణ

రాంపూర్, అక్టోబరు 16: శ్రీమతి ఇందిరాగాంధి అరెస్టు, విచారణకై కేంద్ర మంత్రివర్గంలో ఎలాంటి భేదాభిప్రాయాలు లేవని కేంద్ర విద్యామంత్రి పి. ఎల్. కాశిక్ మొన్న ఇక్కడ స్పష్టం చేశారు.

ఆర్థిక నేరంపై శ్రీ మతి గాంధి అరెస్టు, అయ్యారని, అదేపైగల ఏదో ఒక అభియోగంపై తిరిగి అరెస్టు కావచ్చునని ఆయన యిక్కడ పత్రికా విలేకరుల సమావేశంలో నూట్లాడుతూ అన్నారు.

శ్రీమతి గాంధి అరెస్టు అనంతరం కాంగ్రెస్ పార్టీ, కార్యకర్తలు ఆందోళన సృష్టించాలని కుట్ర ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.

కాంగ్రెస్‌కు శాంతియుతంగా పరిపాలనలు నిర్వహించే హక్కు ఉన్నది కాని, చట్టాన్ని హస్తగతం చేసుకుని శాంతిభద్రతల సమస్య అను సృష్టించే హక్కు లేదని, ఒక ప్రశ్నకు జవాబుగా శ్రీ కాశిక్ చెప్పారు.

మంత్రివర్గం సమావేశమైనప్పుడు శ్రీమతి ఇందిరాగాంధి కాంగ్రెసు అధ్యక్షురాలు అయినంతమాత్రాన జనతా పక్షానికి, పట్టిపట్టి ఎట్టిబలగంవాటిల్లదనిఆయన పేర్కొన్నారు.

ఇందిర ఉన్నా, లేకున్నా కాంగ్రెసుకు వచ్చే లబ్ధి ఏమీలేదు. అదేపార్టీ బలాన్ని పుంజుకుంటూనే ఉంటుంది అని శ్రీ కాశిక్ వ్యాఖ్యానించారు.

జనతా ప్రభుత్వ మద్యనిషేధ విధానంవల్ల విదేశీ యాత్రీకులపై ఎలాంటి ప్రభావమూ ఉండదని ఆయన అన్నారు.

మద్యనిషేధంపై ప్రధాని పట్టుబట్టడం గురించిన ప్రశ్నకు జవాబిస్తూ, మద్యనిషేధం వల్ల ప్రజలకు ఆర్థిక ప్రయోజనం చేకూరగలదని శ్రీ కాశిక్ తెలిపారు.

బరోడాలో ముఖ్యమంత్రికి ఘనస్వాగతం

బరోడా, అక్టోబరు 16: పోలింగ్ రులో అహ్మదాబాదునుండి నేటి ఉదయం యిక్కడకు చేరుకున్న ప్రధానమంత్రి శ్రీ మొరార్జీ దేశాయికి ఘనస్వాగతం లభించింది.

శ్రీ దేశాయ్‌తో పాటు గుజరాతీ ముఖ్యమంత్రి శ్రీ బాబూభాయి పటేల్, రాష్ట్ర జనతా పార్టీ అధ్యక్షుడు శ్రీ ఇందూభాయి పటేల్ ఉన్నారు. వీరికి స్వాగత మిచ్చిన వారిలో బరోడా మేయరు శ్రీ రామన్‌భాయి పటేలు. పారిశ్రామిక మంత్రి శ్రీ పటేల్ భాయి కాంట్రాక్టరు, ఇందిరాశక్తి శాఖ మంత్రి శ్రీ మక్‌రాంద్ దేశాయ్, ఎం. ఎస్. విశ్వవిద్యాలయ వైస్‌చాన్సలర్ పి. జ్ఞానాబ్ ఉన్నారు. ఇంకా వీరితో తమిళనాడు మాజీ గవర్నరు శ్రీ కె. కె. షా కూడా ఉన్నారు.

శ్రీ దేశాయ్‌ను సందర్శించడానికి వచ్చిన పెద్ద జన సందోహం "మొరార్జీ కాకా జిందాబాద్" "జనతా పార్టీ జిందాబాద్" అంటూ నినాదా లిచ్చారు.

మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడన్‌సా
విరేచనమంతో
చికిత్సను పొందండి
—శస్త్రచికిత్స
అవసరములేదు!

నోటీసు
కంపెనీ లా బోర్డు (బెంచ్)
దక్షిణ ప్రాంతం, మద్రాసు ఎదుట

కంపెనీలచట్టం 1956 (1 ఆఫ్ 1956)
మరియు
పైచట్టమునుయొక్క 141 సెక్షన్ నియమంలో
మెసర్స్. వెల్‌బాస్ (హైదరాబాదు)
(ప్రైవేటు లిమి., హైదరాబాదు నియమంలో
చార్జ్ యొక్క మార్పుల వివరములను
ఫారమ్ నెం. 14లో రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్, ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు వారికి దాఖలు చేయటంలో జరిగిన ఆలస్యములకు క్షమాపణ నివిత్తమై కంపెనీస్ చట్టం 1956 యొక్క 141వ సెక్షన్ క్రింద కంపెనీ లాబోర్డు మద్రాసు(బెంచ్)కు ఈ కంపెనీ దరఖాస్తు పెట్టనున్నది. ఈ మార్పులకు సంబంధించిన వివరాలేమనగా 4—2—1977 తేదీతో గల బ్యాంకర్ల పత్రాలలో తెలిపినదంగా అస్తులు(అస్సెట్స్) (ఫ్లోటింగ్ &ఫిక్స్‌డ్) పై స్టేట్‌బ్యాంక్ ఆఫ్ హైదరాబాదు, హిమాయత్‌నగర్, ప్రాంచి హైదరాబాదు వారిపేర్న చార్జీలను చెల్లించవున్న రూ.3.64 లక్షల పద్దువు రూ. 6.54 లక్షల మేరకు పెంచుట.

పై తెల్పిన చార్జీల మార్పును దాఖలు పర్చుటలో జరిగిన ఆలస్యములకు విరసన అప్పుదారుడు (క్రెడిటర్) లేదా ఏ ఒక్కరి అనక్షేపణ లంగం పాటిల్లుచున్న ఎడల, ఈ పిటీషన్‌కు సంబంధించిన సరియు అప్లికేషనులు ఈ ప్రకటన తేది లగాయతు 21 రోజులలోగా బెంచి ఆఫీసర్ కంపెనీ లాబోర్డు (బెంచి) దక్షిణ ప్రాంతం, మద్రాసు— 34 వారికి తెలుప వలెను.

వెల్‌బాస్ (హైదరాబాదు)
(ప్రైవేటు లిమిటెడ్ తరపున
రిజిస్టర్డ్‌ఆఫీసు. [సం వి.వి సుబ్బారావు
"వెల్‌బాస్‌హౌస్," మేనేజింగ్ డైరెక్టర్.
స్ట్రీట్ నెం. 12.
హిమాయత్‌నగర్.
హైదరాబాదు— 500029.

తేలిక వాయిదాలపై
(ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కడైనా)
★ (Two—in—One
(టేప్—కం—(ట్రాన్సిస్టర్)
★ టేప్ రికార్డర్లు— టేపెన్ట్ నేవల్
★ (ట్రాన్సిస్టర్)& టేబుల్(ట్రాన్సిస్టర్స్
7 సంవత్సరముల సర్వీసు గ్యారంటీ

'Two-in-One' టేప్ రికార్డర్లు, (ట్రాన్సిస్టర్లు, టేబుల్ (ట్రాన్సిస్టర్లకు
లక్కీ సేవింగ్ పథకం
మీ ముందరగా ఉన్నది.
(సత్యత్వం మాత్రం పరిమితం)
దయచేసి సంప్రదించండి:
జనరంజనీ ఇన్‌వెస్ట్‌మెంట్స్
టాక్సీ బజార్ ఎలక్ట్రానిక్స్ వద్ద,
పెదర బ్యాంకు ఎదురు వీధి, అబిడ్ రోడ్,
హైదరాబాదు—500001, ఫోన్:34189

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్
5—9—194, విఠల్‌అతిథి,
హైదరాబాదు — 500001.

కాటన్ సీడ్ ఆయిల్, కాటన్ నిట్టింగ్ & వీవింగ్ తయారు చేయుచు దోసిళ్ళు 95 మి. టన్నులు కాటన్ సీడ్ 93 మి. టన్నుల కపాస్ ఉత్పత్తి చేయగల్గు కపాసిటీగల గుంటూరుజిల్లా (వయా) చిలకలూరిపేట, గుడవరంనందు గల వెస్ట్స్. రిస్టీ & కంపెనీ లిమిటెడ్‌వారికి చెందిన విలువ గల ఫ్యాక్టరీ భూమి, భవనములు మరియు యంత్ర సామగ్రి.

1951 స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్ చట్టము, సెక్షన్ 29 క్రింద ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్, 5—9—194, విఠల్ అతిథి, హైదరాబాదు — 500001 వారిచే.

అమ్మకం

పై పేరుగల ఫ్యాక్టరీయొక్క అస్తుల "ఎక్కడ ఎలా ఉన్నవి అలా" అను పరతుపై అమ్మకమునకు మూసివేయబడుచున్నవి. ఆసక్తి గల కొనుగోలుదారులందరు పై అస్తుల పరిశీలన కొరకు మా హెడ్ ఆఫీసు తేదా 29—10—20, పోర్టుకోట్ మెయిన్‌రోడ్, మార్కాపురంపేట, విజయవాడ వద్ద గల మా బ్రాంచికి తేది 18—10—77 నుండి సంప్రదించి తమ ఆఫర్లతో బాటు దరావతు సొమ్ము క్రింద రు. 10000 లోపు లేక బ్యాంకు డ్రాఫ్టు ద్వారా చెల్లించి తమ ఆఫర్లను సీలువేసిన కవరులో ఉంచి, కవరు పై భాగమున "మెసర్స్. రిస్టీ & కంపెనీ లిమిటెడ్ గుడవరం కొనుగోలుకు టెండరు" అని, వ్రాసి 28—10—77 తేది సాయంత్రం 3. గం. కు గానీ లేక అంతకుముందుగాగానీ మా హెడ్ ఆఫీసునకు చేరునట్లు పంపవలెను. సదరు టెండర్లు అదే దినమున సాయంత్రం 3—30 గంటలకు తెరువబడును. టెండరు దారులు భూమి మరియు భవనములను తెలుపు దరవు బటము (1) గాను మరియు ప్లాంట్ మరియు మిషనరీ ధరవు బటము (2) గాను విడి విడిగా తెలుపవలెను. ఏదైనా టెండరును అంగీకరించుటకు లేక అన్ని టెండర్లను విరాకరించుటకు ఈ కార్పొరేషను అధికారమును రిజర్వు చేసుకొని ఉన్నది. విజయము పొందిన టెండరుదారు ధరావత్తు సొమ్ముతోబాటు పాట మొత్తంలో ¼ వంతు సొమ్మును అదేరోజున లేక కార్పొరేషన్ నిర్ణయించబడిన రోజునగాని లేక అంతకు ముందుగాగాని మరియు మిగత సొమ్మును 30 రోజులలోగా లేక కార్పొరేషన్ నిర్ణయించబడినవిధంగా చెల్లింపవలెను. అలా చేయనంతట ధరావతు సొమ్ములో సహా చెల్లించిన మొత్తములన్నీ భుక్తపర్చుకోబడును.

ఈ ప్రకటన / అమ్మకపు పరతులను ఎట్టి నోటీసు లేకుండా తన ఇచ్ఛవరకు మార్చుకొను అధికారము ఈ కార్పొరేషన్ రిజర్వు చేసుకొనియున్నది.

ఇతర వివరములకు మా హెడ్ ఆఫీసును లేదా పైన తెలిసిన మా బ్రాంచిని ఏ పని దినమునైన ఆఫీసు పనిచేయు వేళలో సంప్రదించవచ్చును.

మేనేజింగ్ డైరెక్టరు.

Technical Agricultural Training College,
(Regd. by Govt.)
No. 28, Ramanujakudam Street, Poonamallee Junction,
Madras 600056.
WANTED

సర్టిఫికెట్లు పొందుపరుస్తున్న తెలుగు స్థానికులు పరీక్షలో పాసయిన ఇంటర్ మీడియట్‌లో పిల్లలు, పెద్దవారు, మూడవ పైన్సులు, వ్యవసాయ శాస్త్రాయాలు ప్రత్యేక పాఠములు, కిట్టు పెనెస్ టీచర్సు మొదలగు ఉద్యోగము లకై చేరు వారు 1 కి రు. 290 నుండి 360 వరకు తీసుకుంటారు. 8 మంది పి. ఎ. సభ్యులు కలిగిన స్త్రీ, పురుషులకు వేరుగానూ కేవ మహిళలకుమాత్రం గాని శిక్షణ ఏర్పాటు చేయబడును. శిక్షణ కాలపరిమితి 3 సెంటా. శిక్షణ కాలములో ఉద్యోగానికి పోటీలుకూడ, ఇతర్రా సౌకర్యాలు కలవు సర్టిఫికేట్ ఇవ్వబడును. పైన్సులో క్లాసులు జరుపబడుతున్నవి.

అడ్మిషన్ పొందగోరువారు 25 X 2 సైజుకు తక్కువ లేకుండా ఫోటోలతో 2—11—77 లోగా వేంచేయగలరు.

హోటుమరం కోఆపరేటివ్ సుగర్స్ లిమిటెడ్
గోదావరి-531023.
తూర్పుగోదావరి జిల్లా, విశాఖపట్నం జిల్లా (ఆంధ్ర)

టెండరు నోటీసు

1977—78 క్రషింగ్ సీజన్‌లో పిలుపుట్టుం ఆధారిత ఫ్యాక్టరీ పరిధిలో ఈ క్రింది ప్రదేశములందే ఫ్యాక్టరీ టేప్ వ్యాపారులకోసం టెండర్లు పిలుస్తున్నాము. టెండరు ఫారాలు కంట్రాక్టర్లందరికీ పేరు పేరున పంపబడును. టెండర్లు 3—11—1977 సా. 3.00 గంటల వరకు స్వీకరింపబడును. ప్రతి టెండరు తోటు కాపలాదారు తొక్కు [లారీ] 'ఏ' వర్గపు లైసెన్సు మరియు రు. 2000 లకు స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా, కోజరం శాఖ బ్యాంకు డ్రాఫ్టుతో టెండరు పిలిచినట్లు ఆతరువాత పంపబడును.

క్రమసంఖ్య	ప్రాంతం	కుమారారు దూరం	తోటలనుండి కర్మాగారానికి కర్రను తరలించు కిలోమీటరుకు	తోటకు కాపలాసిన లారీల సంఖ్య
1.	కె. కె. పురం కాటా వంతెన కేంద్రంనుండి కుమారారు 22500 మె.టన్నుల తెరకు రూపాయ	కి.మీ. 16	పై. 225	8
2.	పి.

ALL DCM STORES TEXTILES IN TAMIL NADU, ANDHRA, KARNATAKA & KERALA STATES Announce A Festival Discount of 10%
Please visit our Store to-day and avail this rare opportunity
RAVE/1043

భివానీ దేవాలయం విగ్రహాలను గోనెలో ఉంచి పారేశారని సాక్షి కథనం

న్యూఢిల్లీ, అక్టోబరు 16: శ్రీ బన్సీలాల్ సూచనపై పడగొట్టబడిన భివానీ దేవాలయంలోని సీతా, రామ విగ్రహాలను గోనె సంచీలో మూట కట్టి అవతల పారేశారని భివానీ సంఘ సేవకుడు శ్రీ నాథూరామ్, శ్రీ జగన్మోహన రెడ్డి విచారణ సంఘం ముందు నిన్న సాక్ష్య మిచ్చాడు. ఇది చూచి నాకు పెద్దగా ఏడవాలని పించిందనిపోరు.

ఆ విగ్రహాలను వాటి సొంతదారులకైనా స్తే, ఆయన వాటిని గంగలో నిమజ్జనం చేస్తారని చెప్పగా, ఆ పని అక్కడి మిరికి కాల్వలోనే చేయవచ్చునన్నారని అన్నాడు. అఫిడవిట్‌లో ఈ సంగతి తెలియచేయ లేదని అన్నారు.

ఆ దేవాలయం సొంతదారు మహాబీర్ లాల్ దుకాణానికి అవుడవుడా వెడుతుండే వాడిని. శ్రీ బన్సీలాల్ సోదరుడు శ్రీ రఘుబీర్ సింగ్, రెండవ కొడుకు సుందర్ సింగ్ కూడా తరచు అక్కడికి రావడం నేను ఎరుగుదును. మహా అన్న ఆంతటో తీసేసుకుంటామనీ, దేవాలయాన్ని పడగొడితా మని వారు మహాబీర్‌లాల్‌ను తెదిరించే వారని నాపా డు.

1976 డిశంబరు 1 న దేవాలయాన్ని పడగొడుతుండగా శ్రీ సుందర్ సింగ్ అంగరక్షకుడు నఫీసింగ్, సహచరుడు శ్రీ పృథ్వీరాజ్ కూడా అక్కడ ఉండటం తాను చూశానని అన్నాడు. దేవాలయం బంగారు కలశాన్ని వారు తీయడం ప్రత్యక్షంగా చూశాను. పంకాలు, తదితర సామాగ్రిని వారు అవతలకు గిరవాటు వేశారు. అని శ్రీ నాథూసింగ్ చెప్పాడు.

భివానీ మాజీ సబ్‌డివిజనల్ మేజిస్ట్రేట్ శ్రీ ఆర్. ఎస్. సింగల్ కూడా విచారణ సంఘం ముందు సాక్ష్య మిచ్చారు. తమ పై అధికారి డిప్యూటీ కమీషనరు శ్రీ ఆర్. బి. వర్మ చెప్పినట్లు చేయకపోతే తమపై రహస్య విచారణకు తయారుచేసి రమని ఉద్యోగానికి ఎసరు తెస్తారనే భయంతో శ్రీ మోహన్ లాల్ ఆస్తిపంతటినీ బలవంతంగా ధ్వంసం చేయించాల్సి వచ్చిందని ఆయన తమ సాక్ష్యంలో పేర్కొన్నారు. శ్రీ బన్సీలాల్‌కు శ్రీ వర్మ కుడిభుజం లాంటివారని తమకు తెలుసని చెప్పారు.

దేవాలయాలను, ఇతర మత సంబంధమైన నిర్మాణాలను పడగొట్టడం మంచి పనేనా అని శ్రీ మోహన్‌లాల్ న్యాయవాది శ్రీ ఎస్. బాలకృష్ణన్ ప్రశ్నించారు. దేవతా మూర్తి లేక తాపా పని చేయాల్సి వచ్చిందని శ్రీ సింగల్ బదులు చెప్పారు.

న్యాయమూర్తి శ్రీ పి. జగన్మోహనరెడ్డి రేపు భివానీ వెళ్లి స్వయంగా అక్కడ జరిగిన దంతా చూస్తారు. ఇపు డాయన తమ సంఘం విచారణాంశాలలో భివానీలో తమ కుమార్తెల పేర రెండు ఇళ్లు శ్రీ బన్సీలాల్ సంపాదించడం, శ్రీ మోహన్‌లాల్ ఆస్తుల ధ్వంసానికి సంబంధించిన 5, 6 అంశాలను ఇపు డు శ్రీ రెడ్డి సంఘం విచారణ జరుపుతోంది.

జనతాపార్టీ విచ్ఛిన్నం కాదు: కార్యకర్తలకు మురార్జీ భరోసా

బరోడా, అక్టోబరు 16: జనతాపార్టీగా ఏర్పడ్డ పూర్వ రాజకీయపక్షాలన్నీ తమ భాధ్యతను గుర్తించాయి కాబట్టి జనతాపార్టీ విచ్ఛిన్నం కాబోదని ప్రధాని శ్రీ మురార్జీ దేశాయ్ జనతాపార్టీ కార్యకర్తలకు హామీ యిచ్చారు.

ఇక్కడ జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ దేశాయ్ యిలా అన్నారు. 'జనతాపార్టీగా ఏర్పడ్డ రాజకీయ పక్షాలు 30 ఏళ్లుగా ప్రజాపక్షాలుగావ్యవహరిస్తూనేవచ్చాయి. అందువల్ల అభిప్రాయ భేదాలు వుండక తప్పవు. అయితే అందువల్ల పార్టీ చీలిపోయిందనుకోవటం తప్పు.

'ప్రభుత్వం నడపటంలో నాకెలాంటిఇబ్బందీ కలుగటంలేదు. అందరినుండీ పూర్తిసహకారం అందుతున్నది. వచ్చే వారికి జనతాపార్టీ అధికారంలోకివచ్చి ఏడాది పూర్తవుతుంది. అప్పటికి విభేదాలు అన్నీ సమసిపోతాయి.

ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ శ్రీ దేశాయ్ వెనుకబడిన తరగతుల వారికి సీట్లు కేటాయించే పద్ధతిని సమర్థించారు.

ఎరువులధర ఇటీవల విపరీతంగా పెరగటానికి కారణం ఎరువులను అధికంగా వాడటమేనని అన్నారు.

ఇంజనీర్లకు, డాక్టర్లకూ ఉద్యోగాలు దొరకడంలేదని ఒక సభ్యుడు వ్యాఖ్యానించగా ఉద్యోగం దొరకని ఇంజనీర్లు అంతరభాషను కొనుక్కొని నూలువడికి జీవించాలని ప్రధాని సలహా యిచ్చారు.

మహారాజా శాయాజీ రావు విశ్వవిద్యాలయ విద్యార్థుల సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ దేశాయ్ వస్త్రత విద్యావిధానాన్ని మరింత ప్రయోజనకరం చేయాలంటే దానిని పూర్తిగా మార్చవలసి వుందని అన్నారు. ప్రభుత్వానికి విద్యావేత్తలకూ మధ్య తగు సంప్రతింపులు జరుగటం యిందుకు అవసరమన్నారు. అయితే విద్యార్థుల అభీష్టానికి వ్యతిరేకంగా వారిపై ఏదీ విధించబడదని ప్రధాని హామీ యిచ్చారు.

విద్యార్థుల ఆందోళనలకు చాల దూరంగా వుండాలని ప్రధాని సలహా యిచ్చారు. ఈ ఆందోళనలు విద్యార్థులను, వారి భవిష్యత్తునూ నాశనం చేయగలవని హెచ్చరించారు.

మారక ద్రవ్యాల కలవాటు పడిన విద్యార్థులకు వ్యతిరేకంగా మిగిలిన విద్యార్థులు సత్యాగ్రహం చేయాలని ప్రధాని సలహాయిచ్చారు. పేదప్రజల ఉద్ధరణకు దేశంలో పూర్తి మద్యనిషేధం విధించటం అవసరమని ఆయన పునరుద్ఘాటించారు.

ప్రధాని శ్రీ దేశాయ్ ఇవాళ ఉదయం లాల్‌బాగ్‌కువచ్చి నపుడు ఇ. ఎస్. టి. యు. సి. కార్యకర్తలు ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా నల్ల జండాల ప్రదర్శన నిర్వహించారు.

చైనాతో సంబంధాలు మెరుగు అవాలనేది బారత్ ఆకాంక్ష

న్యూఢిల్లీ, అక్టోబరు 16: చైనాతో సంబంధాలు మామూలు స్థాయికి రావాలని భారత్ ఆకాంక్షిస్తుందని విదేశాంగమంత్రి శ్రీ ఎ. బి. వాజపేయి విన్న ఇక్కడ పునరుద్ఘాటించారు. అయితే ఈ విషయంలో చెప్పుకోదగిన అభివృద్ధి కోరించటంలేదని ఆయన అన్నారు. సరిహద్దు వివాదం పరిష్కారం కాకపోయినప్పటికీ, చైనాతో సంబంధాలు పెంచుకొనేందుకు చర్యలు తీసుకొంటున్నట్లు ఆయన చెప్పారు.

క్రిందటి ఏడాది ఉభయ దేశాల రాజధానులలో రాయబారులను నియమించుకోవటం జరిగింది. దీనితో స్వల్పమైన మార్పులు వచ్చి యున్నారు.

మామూలు సంబంధాలు ఏర్పరచుకొనేందుకు భారత్ తీసుకొంటున్న వివిధ చర్యలను వివరిస్తూ ఆయన ఆసియాలో పెద్దదైన ఈ రెండు దేశాలమధ్య లాభదాయకమైన సంబంధాలు ఏర్పడాలనే లక్ష్యంతో వున్నామనీ అన్నారు. ఇవి లోగడ ఏర్పరచుకొనివున్న పంచసూత్రాల ప్రాతిపదికగా ఉండాలన్నారు.

భారత్‌తో సంబంధాలను అభివృద్ధి పరచుకొనేందుకు చైనా ఆసక్తి చూపుతున్నదనే వార్తను యుగోస్లావియా విదేశాంగమంత్రి శ్రీ మినిక్, అమెరికా విదేశాంగమంత్రి శ్రీ వాన్స్ తమకు తెలియజేశారని ఆయన విలేఖరులకు చెప్పారు. మనం కూడా స్నేహితులుగా వుండాలని కోరుకుంటున్నామని వారికి చెప్పినట్లు ఆయన తెలిపారు.

శ్రీ మినిక్, యుగోస్లావియా అధ్యక్షుడు శ్రీ టిటో వెంట చైనా వెళ్లారు. శ్రీ వాన్స్ కూడా ఇటీవల పెకింగ్‌లో గడిపారు. అప్పుడు భారత—చైనా సంబంధాల విషయాలపై చర్చలు జరిగాయి. పై సమాచారాన్ని వెంటనే నేను తెలుసుకొన్నాను.

చైనీయులు, భారతదేశంతో సత్సంబంధాలను మెరుగు పరచుకొనేందుకు ఆసక్తి చూపుతున్నట్లు సమాచారంవలన తెలిసిందని శ్రీ వాజపాయి చెప్పారు.

సరిహద్దు వివాదాన్ని ఆలా వుంచి, ఉభయ దేశాలమధ్య సంబంధాలు మామూలుస్థాయికి వచ్చేందుకు చర్యలు తీసుకోవటం పట్ల ఆయన హర్షం ప్రకటించారు.

కాంటన్ ప్రదర్శనలో భారతీయులు పాల్గొన్నారు. చైనాలో వ్యవసాయం, వైద్యరంగాలలో మన దేశ ఆధ్యయన బృందం పర్యటించింది. ఢిల్లీలో జరిగిన శిశు వైద్యానికి సంబంధించిన ఒక సమావేశంలో చైనీయులు పాల్గొన్నారు. ఇవి ఉభయ దేశాల సంబంధాలు మెరుగుపరచుకొనేందుకు తీసుకొన్న చర్యలని ఆయన పేర్కొన్నారు.

త్వరలో చైనా బాడ్మింటన్ జట్టు భారతదేశ పర్యటనకు వస్తుంది. వివిధ ప్రాంతాలలో స్నేహపూర్వక పోటీలలో పాల్గొంటుందని ఆయన చెప్పారు.

వచ్చే ఏడాదినుంచి '77' పానీయం విక్రయం

బొంబాయి, అక్టోబరు 16: కోకాకోలాకు ప్రత్యామ్నాయంగా తయారు చేయబడుతున్న '77' పానీయం వచ్చే సంవత్సరారంభంనుంచి విక్రయించబడుతుంది.

మోడరన్ బేకరీస్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ కమలాప్రసాద్ ఈ విషయాన్ని ఇక్కడ ఒక పత్రికా సమావేశంలో తెలియజేశారు.

ఈ పానీయాన్ని 95 పైసలు 1రూపాయి మధ్య విక్రయించడానికి ప్రయత్నిస్తామని విలేఖరుల ప్రశ్నలకు సమాధానంగా ఆయన చెప్పారు.

ఈ పానీయాన్ని ముందు మద్రాసులో మార్కెట్లోకి పంపి చూడాలని ఆయన జనాన్ని ఇది బాగా ఆకర్షించిందని బొంబాయిలో దీనిని ప్రయోగాత్మకంగా ప్రవేశపెట్టి చూస్తామని శ్రీ ప్రసాద్ చెప్పారు.

ఈ పానీయానికి సంబంధించిన ఫార్ములాను మైసూరులోని కేంద్ర ఆహార సాంకేతిక పరిశోధన సంస్థవారు రూపొందించినట్లు ఆయన తెలియజేశారు.

ఉత్పత్తి ప్రారంభమైన సిదప సంవత్సరానికి 30 కోట్ల సీసాలు తయారు కాగలవని శ్రీ ప్రసాద్ తెలియజేశారు.

ఈ పానీయాన్ని విక్రయించడానికి ముందు అవకాశాన్ని బట్టి కోకాకోలా విక్రయిస్తున్న వారికి ఇవ్వాలని నిర్ణయించినట్లు ఆయన తెలియజేశారు.

ఆధునికమైన డిజైన్లతో పరిపూర్ణ పరిచారం
కల్పనా షోరూమ్ (టెక్స్‌టైల్ స్టోర్ అభిలాష్) కోటేశ్వరరావుపేట విజయవాడ-2
ఫోన్: 73595 SHARMA

కంపెనీ నోటీసు

కొల్లేరు పేపర్సు లిమిటెడ్

రిజిస్టర్డు ఆఫీసు:
మూరెళ్లవారి వీధి, భీమవరం (ఆ.ప్ర)

ఇందుమూలముగా పై కంపెనీ యొక్క సభ్యులకు తెలియ జేయునది ఏమనగా బోర్డు ఆఫ్ డైరెక్టర్స్ తీర్మానం, ది 8—9—77ని అనుసరించి జనరల్ బాడీ అంగీకారమునకు లోబడి శ్రీ ఎస్. వి. రమణ మూర్తిగార్ని ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా తేది 8—9—77 నుండి 5 సంవత్సరములకు తీర్మానమునందు గల షరతుల్ని ప్రకారం నియమించుటకు కేంద్ర ప్రభుత్వ సమ్మతికై కంపెనీల చట్టం 1956 సెక్షన్ 309/198 (4) 1269బి క్రింద దరఖాస్తుచేయుటకు నిర్ణయించినారు. బోర్డులవ్ డైరెక్టర్స్ నియమించు షరతుల్ కంపెనీ రిజిష్టర్డ్ ఆఫీసు నందు ఆఫీసు పనికాలములో చదువగలరు. భాగస్వామి తెలవైనను పై విషయమున అభ్యంతరమున్నచో ఈ నోటీసు ప్రచురించిన దినమునుండినెలలోజాబలోకంపెనీకితెలియచ్చవలెను.

బోర్డు ఆర్డరునమసరించి
ఎం. శేషావతారం,
మేనేజింగ్ డైరెక్టర్.
భీమవరం, తేది 13.9.77

మధ్యప్రదేశ్ గవర్నర్‌గా శ్రీ వాంచూ పదవీ స్వీకారం

భోపాల్, అక్టోబరు 16: శ్రీ ఎస్. ఎస్. వాంచూ మధ్యప్రదేశ్ గవర్నర్‌గా ఇక్కడ రాజభవన్‌లో పదవీ స్వీకారం చేశారు.

రాష్ట్ర ప్రధానన్యాయమూర్తి శ్రీ కిద్దయాల్ శ్రీ వాన్చూ ప్రమాణస్వీకారాన్ని పిండీలో చేయించారు.

రాష్ట్రముఖ్యమంత్రి, కాబినెట్‌మంత్రులు, శాసనసభ్యులు, అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

5 సంవత్సరాల గారంటీ కార్డుతో
రాణి నగలు
ఎప్పుడు ధరించండి
రాణి గోలు కవరింగ్ వర్కు
హెడ్ ఆఫీసు: మచిలీపట్నం.
బ్రాంచులు 1. మెయిన్ రోడ్డు గుడివాడ 2. P.P. రోడ్డు, భీమవరం.
అన్ని ముఖ్యపట్టణములలో హోల్‌సేలర్లు గలరు.

నిన్న: ఉ. గం. 8.29 వి. లకు భీమవరంలో మా నూతన షో రూమ్ ప్రారంభం!
ప్రో: తోట రామగోపాల్.
(ప్రారంభకులు: శ్రీ ఎం. మహబూబ్ అలి.
(చేతితో తయారు చేసిన కాటన్ లేదు గూడ్సు మాన్యుఫాక్చరర్స్ & ఎక్స్‌పోర్ట్స్, భీమవరం మామిడిపల్లి బ్రాంచ్ & బ్రాంచర్స్)
ప్రథమ కొనుగోలుదారు: శ్రీ ఆర్. సత్యనారాయణ. ప్రో: బాబా ఫిట్నీ అండ్ కంగన్ హాల్. తెనాలి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పి. డబ్ల్యు. డి. (రోడ్లు, భవనములు) శాఖ
సూపరింటెండింగ్ ఇంజినీర్‌వారి కార్యాలయం,
ఆర్. అండ్ బి., కడప సర్కిల్ కడప-516001
చిట్ టెండరు నోటీసు నెం. 13/D4/77—78 కు సవరణ

కడపలో కొత్తజైలు కాంప్లెక్సు నిర్మాణమునకు తేది 29—8—1977 న నెం 13/D. 4/77—78 చిట్‌టెండరు నోటీసుద్వారా ఈ ఆఫీసువే పిలువబడిన టెండరునోటీసులోని ఉపవరములకు టెండర్లు స్వీకరించు గడువు 25—10—77 తేదీన లుండుమూలముగా మరల ప్రకటించేవరకు పొడిగింపబడినది.

ఈ క్రింది వనికి తెలియజేసిన ధరావతు మొత్తముతో తక్కిందవి పేర్కొన్నభివరణం చదువుకొనవలెను.

ఐటం	పని పేరు	ధరావత్తు. టెండరుపనియములో 1½%వంతున చెలావు లేక బ్రాన్‌డిమాండు డ్రఫ్టు రూపంలో	అగ్రిమెంటుపనియంలో 1%వంతున బ్యాంకు గ్యారంటీ రూపములో
11]	రాజంపేట — కదిరి రోడ్ కి.మీ-35/0 నుండి 46/0 వరకు ప్రత్యేక మరమ్మత్తులు.	రు. 7010	రు. 4670

(సం) ఆర్. ప్రకాశరావు
సూపరింటెండింగ్ ఇంజనీర్, ఆర్ & బి, కడప.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ఇరిగేషన్ అండ్ పవర్ డిపార్టుమెంట్ (ఇరిగేషన్ బ్రాంచ్)
సూపరింటెండింగ్ ఇంజినీర్ వారి కార్యాలయం,
సోమశిల ప్రాజెక్టు సర్కిల్, నెల్లూరు.
చిట్ టెండరు నోటీసు నెం. 2/77—78 కు సవరణ

చిట్ టెండరు నోటీసు నెం. 2/77—78 లో ఐటములు 1, 5 & 6 లకు సంబంధించి ఈ క్రింది సవరణ జారీచేయడమైనది.

ప్రకటించినది	సవరించినది
ఐటెం నెం.1.	
పనిపేరు :— నెల్లూరుజిల్లా, ఆత్మకూరు తాలుకా, సోమశిల ప్రాజెక్టు స్పిల్‌వే కొరకు పునాదుల త్రవ్వకము మరియు పిండేషన్ కాంక్రీటును చేయుటకు.	నెల్లూరుజిల్లా, ఆత్మకూరు తాలుకా, సోమశిలప్రాజెక్టు స్పిల్‌వే కొరకు పునాదుల త్రవ్వకము.
ధరావతు :— రు. 22000	సి.ఇ. మేజర్ ఇరిగేషన్ అండ్ జనరల్‌వారి వద్ద రు.50000 డిపాజిట్టు చేసియుండని టెండరర్లు రు. 45000 మరియు సి.ఇ. మేజర్ ఇరిగేషన్ అండ్ జనరల్ వారివద్ద రు.50000 డిపాజిట్టు చేసినవారు రు.30000.
టెండరుపెట్టుటకు అర్హత గల కంట్రాక్టర్లు	I మరియు II తరగతులు — I వ తరగతి మాత్రం
అగ్రిమెంటు సమయంలో, సంవత్సరపిన్న బ్యాంకుగ్యారంటీ	రు. 14600 — రు. 30000

ఐటం నెం. 5

పనిపేరు :—	సోమశిల ప్రాజెక్టు కావలి కాలువను కి.మీ. 39.1 నుండి 43.4 [పై. 24/3—180 నుండి 27/1] వరకు త్రవ్వకము.	సోమశిల ప్రాజెక్టు కావలి కాలువను కి.మీ. 39.1 నుండి 42/21 [పై. 24/3 + 180 నుండి 26/3] వరకు త్రవ్వకము.
	సోమశిల ప్రాజెక్టు కావలి కాలువను కి.మీ 43.4 నుండి 44.60 [27/1 నుండి 27/7] వరకు త్రవ్వకము.	సోమశిల ప్రాజెక్టు [కావలి కాలువను కి.మీ 42.21 నుండి 44.6 [పై. 26/3 నుండి 27/7] వరకు త్రవ్వకము.

ఇతర షరతులు, నిబంధనలలో ఎలాంటి మార్పులేదు.

(సం) ఎస్. వెంకటరాజు,
సూపరింటెండింగ్ ఇంజినీర్,
సోమశిల ప్రాజెక్టు సర్కిల్, నెల్లూరు.

Modern
సర్వోత్తమమైన ఫర్నిచర్ కేన్
మర్రెన్ తో చెక్కతో మరియు లోహపు ఫ్రేమ్ గల ఫర్నిచరు చాలా తేలికగా వుంటుంది. పొడుపు మరియు ఎంతో హాయిగా వుంటుంది. కలర్-ఫేడింగ్, డీహార్మేషన్ మరియు ఇతర మెకానికల్ లోపముల మీద గ్యారంటీ ఇవ్వబడింది.
అంతేగాక ఫ్యాన్సీ షూప్ మరియు చెప్పులకు అత్యంత ఆదర్శవంతమైనవి. 6 సైజులలోనూ మరియు అత్యంత ఆకర్షణీయమైన ముచ్చటైన రంగులలో లభిస్తున్నాయి.

మహారాష్ట్ర ప్లాస్టిక్ ఇండస్ట్రీస్,
మహర్ బ్రిల్స్ కాంపౌండ్, నుదాస్ నగర్, కిస్ రోడ్, ఎదురుగా, తోగ్యేరా (ఎస్టీ), బొంబాయి-400 060.
టెలి: 577648, కేబుల్: మహాప్లాస్ట్.
Sobhagya MP-77 Tel

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Basheer Bagh, Hyderabad-29, Editor: S. Radha Krishna, Phones 2699 : 15867.

బ్యాంక్ ఆఫ్ బరోడా
బలహీన వర్గాల వారిని బలీయంగా తయారుచేయుటకు పూనుకొంది...

4% వడ్డీతో సులభతర సహాయం
మీ కుటుంబ ఆదాయం ఏడాదికి రూ. 3000కి మించనిదో (గ్రామీణ ప్రాంతాలలో మీరు వివరిస్తున్నట్లైతే రూ. 2000) మరి మీరు ఏదైనా స్వంతంగా చిన్న వ్యాపారం చేయదలచుకొంటే, బ్యాంక్ ఆఫ్ బరోడావారి నిబిన్న వడ్డీ రేట్ల వరకం మీకు దానిని ఏర్పాటు చేసుకునేందుకు సహాయపడుతుంది.
మీకు సహాయం, కిర్లీ కొట్టు లేక టీ దుకాణాలు, సైకిల్ రిక్షా లేక లాగుడు బండి, చెప్పులు కుట్టడం లేక బట్టలు కుట్టేందుకు దేనికైనాసరే బ్యాంక్ ఆఫ్ బరోడా మీకు ఇస్తుంది, అతి తక్కువ వడ్డీ రేటులో 4%.
పూర్తి వివరములకు బ్యాంక్ ఆఫ్ బరోడా. పై ప్రాంతానికి గా నలభదించండి.
BANK OF BARODA
బ్యాంక్ ఆఫ్ బరోడా
భారత ప్రభుత్వ యాజమాన్య సంస్థ
భారతదేశంలో మరియు విదేశాలలో 1100 బ్రాంచీలు పనిచేస్తున్నాయి. బెల్జియం, ఫైజీ ఐలెండ్స్, గయానా, కెన్యా, మారిషస్, సుల్తానేట్ ఆఫ్ ఓమన్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ మరియు యు. కె. లో గూడా.
BOB-28-TL

ఫ్యాక్టంఫాస్
60 శాతం అమ్మోనియం సల్ఫేట్ మరియు 15 శాతం గంధకము కలిగియున్న ఏకైక ఎరువు

అన్ని రకాల పంటలకు మరియు అన్ని విధాల నేలలకు అనుగుణమైన అతి శక్తివంతమైన ఎరువు...
ఫ్యాక్టంఫాస్ మీ పంటలకు అత్యవసర పోషక పదార్థములైన—నత్రజని భాస్వరాన్లను మరియు గంధకమును అందించగలదు. ఫ్యాక్టంఫాస్ నీటిలో పూర్తిగా కరిగిపోవుట వలన వాటి పోషకము వెంటనే మొక్కలకు లభ్యమవుతుంది.
అన్ని ఎరువులకన్న ఫ్యాక్టంఫాస్ అతి శీఘ్రముగాను మరియు ఎక్కువ లోతుగాను భూమిలోనికి ప్రవేశించును.
ఇది పర్షముపై ఆధారపడిన మరియు నీటి సౌలభ్యమున్న పంటలకు అన్నిటికు శీఘ్ర మొదగల పంటలకు అదర్శమైన ఎరువు.
FACT
ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ ట్రావంకూర్ లిమిటెడ్
సేలింగ్ ఆఫీసు: 11-5-460/1, కెడోహిల్స్ హైదరాబాదు-500 004
ASP-FACT-771

సి. ఐ. డి. అధికారులకు యు. టి. కానన సభ సభ్యావతి హెచ్చరిక

జక్కు, అక్టోబరు 16: కాన సభ్యుల ప్రేక్షకులలో పాసులు లేకుండా సి. ఐ. డి. ఉద్యోగులు కూర్చుంటే ఇకముందు తీవ్ర చర్య తీసుకోగలరని సభాపతి శ్రీ బనారసీదాస్ పోలీసు సహచరిం టెండెంట్, మంత్రి ఇంటెలిజెన్సులకు హెచ్చరించారు.

[illegible] పార్టీ సభ్యుడు శ్రీ శరుద్ర ప్రకాశ్ కొందరు సి. ఐ. డి. లు ప్రేక్షకుల గాలరీలో కూర్చుని సభా కార్యక్రమాన్ని నమోదు చేస్తున్నారు, ఇది సభవారి హక్కులకు భంగకరం అని పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేవదీశారు. దానిపై సభాపతి ఈ హెచ్చరిక చేశారు, పత్రికా విలేకరులు, అధికార రిపోర్టర్లు మాత్రమే ఆలా సభా కార్యక్రమాన్ని నమోదు చేయవచ్చునారు,

[illegible] స్టేట్ వేర్‌హౌసింగ్ కార్పొరేషన్, జగిత్యాల

టెండరు నోటీసు

[illegible] గల అం. ప్ర. స్టేట్ వేర్ హౌసింగ్ సంస్థ వివిధ డిపోలకుర్కు రైల్వేస్టేషన్ నుండి జగిత్యాల "వేర్‌హౌజులకు నీలు వేసిన టెండర్లు కోరబడుచున్నవి.

రు. 10—00 (రూపాయలు పదిమాత్రమే) గనుక రూపాయి చెల్లించి టెండరు ఫారములను "వేర్ హౌజు మేనేజర్ జగిత్యాల వారినుండి ది. 27—10—1977 నుండి [illegible]—11—1977 వరకు ఆఫీసువేళలో పొందగలరు. ఇతర వివరములు కావలసిన వారు "వేర్ హౌజు మేనేజర్ జగిత్యాల వారి నుండి పొందగలరు. టెండర్లు స్వీకరించుటకు [illegible]—11—1977 సాయంత్రము గం. 3 లకు మాత్రమే. అదే రోజు టెండర్లను సాయంత్రము గం. 4 లకు టెండరు దార్లు లేదా వారి ప్రతినిధుల సమక్షమున తెరువబడును.

ఎట్టి కారణములు తెలుపకుండా ఏదైన లేదా అన్ని టెండర్లను నిరాకరించు అధికారము మరియు కంట్రాక్టు కాంట్రాక్టు కాంట్రాక్టు నిర్ణయించు అధికారము "మేనేజింగ్ డైరెక్టర్, ఆం. ప్ర. స్టేట్ వేర్‌హౌసింగ్ కార్పొరేషన్, హైదరాబాద్ వారికి వుండగలదు.

(సం) షాఫీజార్ రహమాన్,
వేర్ హౌజుకీ మేనేజర్
ఆం. ప్ర. స్టేట్ వేర్‌హౌజింగ్ కార్పొరేషన్, జగిత్యాల.
జిల్లా — కరీంనగర్. ఏ. పి.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డు

విజయవాడ థర్మల్ పవర్ స్టేషన్

బ్రబహీంపట్నం-521 226.

టెండరు నోటీసు

నెం. 26/77—78/SE/VTS/T2/F.18 తేది 25.9.77

విజయవాడ థర్మల్ పవర్ స్టేషన్, బ్రబహీంపట్నం యొక్క యూనిట్ నెం. 1 కొరకు ట్రాన్స్‌ఫార్మర్ యార్డులకు గానూ పునాదులు నిర్మించుటకై రిజిస్టర్ అవ్వని కాంట్రాక్టర్లనుండి సీలువేసిన టెండర్లు తంకార్యాలయమునకు ది 27—10—77 నాడు మధ్యాహ్నం 3 గం లకు లేక అంతకుముందుగా చేరునట్లు కోరబడు చున్నవి. పీడర టెండర్లు ఆదేదినమున సా 4 గం లక హాజరుకు గోరు ఎందరు వారులు లేక వారి అధికారంపొందిన ప్రతినిధుల సమక్షములో తెరువబడును పనియొక్క సమారు విలువ రూ. 4.8 లక్షలు.

ఆసక్తిగల టెండరు దారులు టెండరు షెడ్యూళ్ళు ఖరీదు క్రింద రు. 40.80 నెట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇబ్రహీంపట్నం—521226 నందు చెల్లింపబడునట్లు డిమ్యాండ్ డ్రాఫ్ట్ అకౌంటెంట్, ఆఫీస్ ఇన్ ది మాచారిం టెండింగ్ ఇంజనీర్, విజయవాడ థర్మల్ పవర్ స్టేషన్, ఇబ్రహీంపట్నం, కృష్ణాజిల్లా నుండి ఇవ్వ పనిచేయుటకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వారి కార్యాలయము నందు పనిచేయు వేళలలో సంప్రతింపవచ్చును.

వరుస నెం.	పనిపేరు	టెండరు షెడ్యూలు ఖరీదు	సేల్సు టాక్సు	మొదటి ధరావత్తు సొమ్ము 2½%	కాలపరిమితి	కాంట్రాక్టు కట్టతేదీ
1.	కొత్తపేటగారి పల్లె నుండి పక్కలగండి రోడ్డు కి. మీ. 0/0 నుండి కి.మీ./0 వరకు పనిని పూర్తిచేయుట.. (పత్రికా సమావేశపు నమిత్తి)	20:00	0:40	14,000	36 నెలలు	[illegible]

(సం) [illegible],
[illegible] ఇంజనీరు,
సంచాయతీ రాజు, కడప.

గ్రామీణ బాంకులు ఎదుర్కొంటున్న సమస్యలు

[illegible]న దేశంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలన్నింటిలో ఆర్థిక సమస్య చాలా జటిలమైనది. నూటికి డెబ్బయిమంది ప్రజలు వ్యవసాయ రంగంలో పనిచేస్తులు కలిగియున్నారు. వీరిలో వ్యవసాయ కార్మికులు, సన్నకారు రైతులు, మధ్య తరగతి రైతులు ఎక్కువగా వున్నారు. వీరందరికీ భూమి అభివృద్ధికీ, కుటుంబ ఖర్చులకూ, ఉత్పత్తి కార్యాలకూ ఆర్థిక సహాయం అవసరం. కాని వ్యవసాయ రంగంలో అవసరాలమేరకు సరఫరా సౌకర్యాలు లేవు. ఇప్పటివరకు రైతులు ఎక్కువ మంది తమ అవసరాలన్నిటికీ స్థానికంగా వున్న వడ్డీ వ్యాపారులపైనే ఆధారపడవలసి వచ్చింది.

రైతుల ఋణభారం సమస్య పూర్వంనుండి వస్తున్నదే. ఈ సమస్య పరిష్కారానికి సమూరు సూచేళ్లనుండి కొన్ని చర్యలు తీసుకొనబడుతున్నాయి. ఇప్పుడు యీ సమస్య తీవ్రత ఎక్కువ కావడంలో సమస్యా పరిష్కారానికి వ్యవస్థా పూర్వకమైన బృహత్ పథకాలు అవసరమయ్యాయి. ఇంతకు పూర్వం సహకార వ్యవస్థ ద్వారా గ్రామీణులకు సరఫరా సౌకర్యాలు అందించడానికి ప్రయత్నాలు జరిగాయి. గ్రామీణ ఋణభారం తగ్గించడానికి సహకార సంస్థలు అందించే మొత్తం చాలా స్వల్పం. విత్తుల కొరత వలన, పర్యవసాన సౌకర్యం లేకపోవడంవలన, ధనికుల పెత్తనంవలన సహకార సంఘాలు సన్నకారు రైతుల ఆర్థిక యిబ్బందులను తొలగించడంలో విఫల మయ్యాయని పేర్కొనవచ్చును.

ఈ సమస్యను పరిశీలించిన తరువాత శ్రీ ఆర్. జి. నరసయ్య అధ్యక్షతన ఏర్పడిన బ్యాంకింగ్ కమిషన్ గ్రామీణ ప్రాంతాలలో గ్రామీణ బ్యాంకులస్థాపన అవసరమని సిఫార్సు చేసింది. 1975 సెప్టెంబరు నెలలో రిజనల్ రూరల్ బ్యాంక్స్ ఆర్డినెన్స్ ప్రకటించి దేశం మొత్తంలో 1977 ఏప్రిల్ నాటికి 50 గ్రామీణ బ్యాంకులను స్థాపించాలని ప్రభుత్వం నిశ్చయించింది.

గ్రామీణ బ్యాంకుల స్థాపనతో గ్రామీణ ప్రాంతాలలోని వడ్డీ వ్యాపారస్థుల పలుకుబడి తగ్గిపోగలదని ఆశించడం జరిగింది. బలహీనవర్గాలవారికీ, దళిత వర్గాలవారికీ, చిన్న తిన్న ఉత్పత్తిదారులకు, సన్నకారు రైతులకు ఆర్థిక సహాయపడడమే గ్రామీణ బ్యాంకులను నెలకొల్పడంలోగల ప్రధానోద్దేశ్యం. ప్రతి గ్రామీణ బ్యాంకు కోటి రూపాయల అధికృత మూలధనం కలిగి ఉంటుంది. అందులో 25 లక్షల రూపాయలు మొత్తం చెల్లించిన మూల ధనంగా వుంటుంది. ఇవి ఆయా ప్రాంతాలలోని వాణిజ్య బ్యాంకుల సహకారాలతో స్థాపించబడతాయి. గ్రామీణ బ్యాంకుల మూలధనంలో 50 శాతం కేంద్ర ప్రభుత్వం సమకూర్చగా 35 శాతం వాణిజ్య బ్యాంకులు, 15 శాతం రాష్ట్ర ప్రభుత్వం సమకూరుస్తాయి.

ప్రస్తుతమంగా గ్రామీణ బ్యాంకు 1975 అక్టోబరు 2 న తేదీన నెలకొల్పబడింది. 1977 మార్చి నాటికి దేశంలో 47 గ్రామీణ బ్యాంకులు పనిచేస్తున్నవి. ఇవి 16 రాష్ట్రాలలో 85 జిల్లాలలోని ప్రజల ఆర్థిక అవసరాలను తీర్చడంలో తోడ్పడుతున్నవి. అయితే యీ బ్యాంకులు పనిచేసే తీరుతెన్నులు సంతృప్తికరంగా లేవు. అందుచేత దేశంలోని గ్రామీణ బ్యాంకులు పనిచేసే విధానాన్ని పరిశీలించడానికి ప్రొఫెసర్ ఎం. ఎల్. దంత్వాలా అధ్యక్షతన ఒక కమిటీని రిజర్వు బ్యాంకు నియమించింది. గ్రామీణ బ్యాంకులు పనిచేసే విధానంను పరిశీలించడమూ, గ్రామీణ, ఋణభారం తగ్గించడంలో గ్రామీణ బ్యాంకుల పాత్రను గుర్తించడమూ, బ్యాంకుల అభివృద్ధికి తగిన సిఫార్సులు చేయడమూ కమిటీ విధులుగా పేర్కొనబడినవి. ఈ కమిటీ తన నివేదికను మూడు నెలలలోగా తయారు చేయవలసినదిగా రిజర్వు బ్యాంకు కోరింది.

గ్రామీణ బ్యాంకులను నెలకొల్పి కొద్దికాలమే అయినప్పటికీ అవి అనేక సమస్యలను ఎదుర్కొంటున్నవి. ఆరంభంలో పెద్ద ప్రాంతాలలో తొందరపాటుతో యీ బ్యాంకులు నెలకొల్పబడినవి. వీటి స్థాపనకు సంబంధించిన నియమ నిబంధనలు రూపొందించబడలేదు. అందువలన అన్ని బ్యాంకులు సమాన పరితాలు సాధించలేకపోతున్నవి.

గ్రామీణ ప్రజలకు ఇప్పటికీ బ్యాంకింగ్ అలవాట్లు అలవడినట్లు కనిపించడంలేదు. గ్రామీణ బ్యాంకుల మీద వారికి విశ్వాసం కలుగడంలేదు. గ్రామీణ బ్యాంకుల గూర్చి పల్లె ప్రజలకు సచ్ఛభావం బ్యాంకు సిబ్బందికి పెద్ద సమస్యగా పరిణమించింది.

గ్రామీణ బ్యాంకు స్థాపించబడిన తొలి దశలో బ్యాంకును అభివృద్ధి పరచడానికి ఆ ప్రాంతంలోని వాణిజ్య బ్యాంకుకు చెందిన అధికారులు తాత్కాలికంగా పనిచేయడానికి బదలాయించి బడుతున్నారు. పట్టణ వాసమునకు అలవాటుపడిన యీ అధికారులకు పల్లె ప్రాంతంలో గృహవసతి సరిగా వుండడంలేదు. రవాణా సౌకర్యాలు కూడా సరిగా వుండడంలేదు. అంచేత వీరు గ్రామీణ బ్యాంకుల వ్యాపారాభివృద్ధి పట్ల అంతగా ఆసక్తి కనబరడంలేదు.

గ్రామీణ బ్యాంకులలో పనిచేసే సిబ్బంది రాష్ట్ర ప్రభుత్వోద్యోగులు పాంది జీతాలతో సమానమయిన క్రొత్త జీతాల స్కేళ్లు అమలు పరచబడుతున్నవి. ఈ సిబ్బందికి నరైన శిక్షణ కూడా ఇవ్వడంలేదు. క్రొత్తగా నియమితులైనవారే బ్రాంచి మేనేజర్లుగా వ్యవహరిస్తున్నారు. వ్యాపారాని విస్తరించజేయడంలో వారికి పూర్వపు అనుభవం కొరతగా వున్నది.

గ్రామీణ బ్యాంకు స్థాపించబడిన మొదటి సంవత్సరంలోనే డిపాజిట్లను కోటి రూపాయలకు పెంచవలయునని నిబంధన వున్నది. ప్రభుత్వ శాఖలూ, ప్రభుత్వ సంస్థలూ తమ నిధులను కో—ఆపరేటివ్ బ్యాంకులలో భద్రపరచవలయునని రాష్ట్ర ప్రభుత్వాలు ఆదేశాలను జారీచేసింది. గ్రామీణ ప్రాంతాలలో పోస్టల్ సేవింగ్ పథకాలు కూడా పనిచేస్తున్నవి. అంతేకాక గ్రామీణ బ్యాంకులు తమ డిపాజిట్లను పెంచుకోవడంలో పోటీని నిలదొక్కుకోలేక పోతున్నవి.

గ్రామీణ బ్యాంకులు సమర్థవంతంగా పనిచేయాలంటే యీ సమస్యలకు పరిష్కార మార్గాలను కనుగొనాలి. గ్రామీణ బ్యాంకులలో పనిచేసే సిబ్బంది అల్పజీతాలలో తగిన తర్ఫీదు ఇవ్వాలి. బ్యాంకు సిబ్బందికి గృహ వసతి కల్పించాలి. వీలయితే బ్రాంచి మేనేజర్లకు రవాణా సౌకర్యాలు సమకూర్చాలి. అప్పుడే వారు ఆయా ప్రాంతాలను దర్శించగలరు. ప్రస్తుతం సిబ్బంది పొందే జీతాల స్కేళ్లను సవరించాలి.

గ్రామీణ ప్రాంతాలలో ఋణ సౌకర్యాలు కల్పించే సంస్థలు సాటి పడుతున్నవి. వీటి మధ్య సమన్వయం ఎంతో అవసరం. వ్యాపార వివక్షతలలో గ్రామీణ బ్యాంకులు వాణిజ్య బ్యాంకుల సలహాలు పొందాలి. వాణిజ్య బ్యాంకులు గ్రామీణులకు అందించే ఋణాలను గ్రామీణ బ్యాంకులద్వారా అందించాలి. గ్రామీణ బ్యాంకులు ఋణాలను ప్రాథమిక సంఘాల ద్వారా బహిరాన వత్తాలకు పంపిణీ చేయాలి.

గ్రామ ప్రజలకు బ్యాంకింగ్ సౌకర్యాలను గూర్చి గ్రామీణ బ్యాంకులు విస్తృతంగా ప్రచారం చేయాలి. వారినుండి చిన్న మొత్తాలలో డిపాజిట్లను సేకరించడానికి సమగ్రమైన పథకమును రూపొందించాలి. అయితే ప్రజల సహకారం లేనిదే ఏ పథకమైనను విజయవంతం కావడం కష్టం. ఆంతేకాక స్థానిక ప్రజలు ఉత్సాహంగా ఆ ప్రాంతంలోని గ్రామీణ బ్యాంకు సిబ్బంది సహకారాలను అందించాలి.

అన్నపరెడ్డి కృష్ణారెడ్డి.

ఇళ్ళస్థలాలు

ఆర్యా, మేము వెనుకబడిన తరగతికి చెందినవారము. యిళ్ళ స్థలాలకోసం ఎత్రములను జిల్లా కలెక్టర్ల ముందు తత్సంబంధ శాఖాధి కార్యాలయములందు సెట్టుకొన్నాము. ఒక కలెక్టరు వలం బావుందని బానికి క్యేటాయించబడిందిగా తాలూకా ఆఫీసరుగారికి ఆజ్ఞావ్యక్తం పంపినారు. ఆంతే. రెండవ కలెక్టరుకాలంలో అదే పరిస్థితి ఏర్పడినది. జిల్లా రెవెన్యూ అధికారి వద్ద 1112 వర్తే నెంబరు ప్రభుత్వ పథకం క్యేటాయింపుపత్రం యిస్తూ ఆనుమతించబడినది. ఆంతే.

మూడవ కలెక్టరుకి పత్రాలను సమర్పించగా ప్రతిస్పందించి మా గురించి ప్రశ్నించి అనుమతి చేశారు. ఆంతే. మేం పత్రాలు సమర్పించడము, జిల్లాధికారులు వాటినితాలూకా ఆఫీసర్లకు పంపడం, వారు గ్రామాధికారులకు పంపడం, దీనితో మా పత్రాలు ఎమరాపాలు లేకుండా పోవడం ఈ పైరవీ తొళ్ళనుండి నడుస్తూన్నది. కొందరు భట్టరాజ సభ్యులు గూడా తమ తాలూకాలోచోటు చూపుకున్నారు. మరికొందరు డిపాదిలేక దూర ప్రాంతతీరాలు చూపుకున్నారు. కాస్త మిగిలిన వారికైనా ప్రభుత్వం కనికరించి యిళ్ళస్థలాలు కేటాయించవిశాల హృదయం చూపగలరని ఆశిస్తు.



(ఈ క్రింది మా లాంటి సమస్యలు పంపిన వారందరికీ ఒక నెల రోజులపాటు ఆంధ్రపత్రిక పంపుతుంది. సౌకర్యాన్నిబట్టి విజయవాడ— హైదరాబాద్ ఎడిషన్‌లలో ఏదోఒకటి పంపగలము. ఈ సమస్య పోస్టు కార్డులపైన మాత్రమే వ్రాసిపంపవలెను. ఇతరత్రా వ్రాసినవి పరిశీలింపబడవు.)

జీర తాలూపురం కొరత

మా వూరిలో తహశీలు ఆఫీసు లేక ఇబ్బందిగా వుంది.

ఎస్. కె. ఖాన్ మొహిద్దీన్, పేరతాలూపురం, గుడిపాటపల్లి పోస్టు, కనిగిరి తాలూకా, (ప్రకాశం).

గడే హొలూతూరులో...

...30 వీధి దీపాలు ఉన్నాయి. వాటిలో 28 దీపాలకి బల్బులు లేవు.

ఎన్. తిప్పారెడ్డి, సహకారత యూత్ క్లబ్ కార్యదర్శి, గడేహొలూరు, వరయా వజ్రకరూర్ (అనంతపూర్)

జనగామ్ సమస్య

ఇక్కడ జనాభా 12000. ఆటంటు లేదు.

ఎన్. కుమారకరరావు, ఎన్. వి. రమణారావు సోదరులు, జనగామ్, పెద్దపల్లి తాలూకా, (కరీంనగర్) 505209.

గంటల పంచాంగం

1977 అక్టోబరు 17 సోమవారం శ్రీ పింగళ నామ సం. ఆశ్వయుజ శుద్ధ పంచమి వ. 12—02, జ్యేష్ట వ. 11—38, సా. వర్జ్యం 7—02 ల 8—31 కు.

1977 అక్టోబరు 18 మంగళవారం శుద్ధ షష్ఠి వ. 9—28 మూల వ. 9—50 వ. వర్జ్యం 8—21 ల 9—50 కు. సా. వర్జ్యం 6—30 ల 8—20 కు.

లేఖలు

న్నైను.

జి. మాధవరావు, అతడులు, శ్రీ విద్యా ప్రకాశానంద పాఠశాల, 4—11—6, పోలీసుస్టేషన్ రోడ్, హైదరాబాద్, మహబూబ్‌నగర్.

హిందీ పుస్తకాలు, పరీక్షలు

ఆర్యా, హిందీభూషణ్ పరీక్షకు యున్న పుస్తకములలో "ఆధునిక సంగ్రహ" అనే పుస్తకము కూడా యున్నది. కాని అది ఆయా జంట నగరాలలో లభించుట. ఇటు యితర పుస్తకముల భిన్నాగారములలో కూడ లభించడములేదు. ఎట్లనగా మూడు పార్లు సభ నుండి కూడ పుస్తకములు తెప్పించబడినవి. కానిఅ పుస్తకము కావ్యకలా, అలంకారములు, చందస్సుకు సంబంధించిన పుస్తకములు లభించలేదు. గనుక ఏ పుస్తకములు విద్యార్థికి మీ సంస్థలో లభించునో వాటిలోనే ప్రశ్న పత్రములు తయారుచేయుట మంచిది. కాని "దక్షిణాత్రిక భాషాలు" అని పుస్తకములు అత్యుపయుక్తంతికాని ఆ పుస్తకమును గురించి ఏ నాడు ప్రశ్న అడుగలేదు.

సభవారు యీ విషయమును గమనించవలెను. 1972 సం. ఆగస్టులో అత్యుత్తమాలు (కర్నూలుజిల్లా) కేంద్రమునుండి దక్షిణార్థులైన హిందీ విశారద విద్యార్థులు అక్కడి వరకు ప్రమాణపత్రములు అత్యుపయుక్తాలేదు. కారణము తెలియలేదు. ప్రతి పరీక్షకు సిలబస్ ప్రకటించిన ఒక నెలలో వారి ప్రమాణ పత్రములు సంబంధించిన కేంద్రపత్యాలకు పంపవలసినదిగా మాంత్రపెట్టవలెను.

10—8—77న తేదీన నెలు కుపుకు రు. 1—50 మనియార్డరుద్వారా మూడో పరీక్షకు సంబంధించిన నమూనా ప్రశ్న పత్రములు పంపమని కోరగా అవి సెప్టెంబరు 25-తేదీన చేరినవి. కాని ప్రశ్నపత్రములు కోరిన విద్యార్థి 24—8—77న తేదీన పరీక్ష వ్రాశాడు.

మన సంస్థ తన బాధ్యతను ఎంతో చక్కగా నిర్వహించుచున్నదో భవిష్యత్తులో ప్రతి వ్యక్తి జాబులకు వెంటనే జవాబులు జాబులు వ్రాయగా, హిందీ ప్రచారమునకు తోడ్పడుతాయి.

ఎం. అహంజాన్, హిందీ పండిత్, తెల్లాకుల్, (కరీంనగర్)

కా. వ్య. సం.

అయ్యా, తి 8—9—77 తేదీ పత్రికలలో కె. పల్లంరాజుమాస్టారు వ్రాసిన తేలు మాటలకు ఈ ఉత్తరప్రత్యుత్తరమవసరమైనది. వారికి సంతోషం కలిగించి వీ మాత్రం పరిజ్ఞానం ఉంటే తెలియనుద్దేశం. జనతాపార్టీ నాయకులు ప్రజలకులకు గురికలి ప్రసిద్ధిపొందారు. ప్రకృతి శిక్షణకు అలవాటుపడ్డవారు స్వయం సేవకులు పార్టీలో ఉంటే పార్టీ పని చక్కగా జరుగుతుందని అనుకోవడం సహజం. అందుచేత సంఘం యువజనతా కలవవ్వ అంటే విమర్శిస్తున్నారు. ఇది వారు డిమాండు చేసిన దానిని కాదన్నందుకు ఉక్రోషంలా కనిపిస్తుంది. ఇకపోతే కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీల విమర్శలు. మొన్న వార్డు ఎన్నికలలో స్వయం సేవకులు తమపై, సంస్థపైఉన్న నిషేధం తొలగించుటకు తమపై ఆక్రమంగా ఈ కాంగ్రెస్ ప్రభుత్వము మోపినకేసులు రద్దు చేయబడుటకు, ప్రజాస్వామ్య పునరుద్ధరణ కొరకు జనతా పార్టీ నలిసిన పోరానికి పూర్తిగా సహకారం ఇచ్చింది. జనతా విజయం సాధించింది. జనతా విజయానికి అధిక కృషి సల్పిన రా.స్వ.సం. అంటే కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీలకు ఉక్రోషం ఉండడం సహజం. అందుచేత వారు విమర్శిస్తున్నారు.

ఎలాగో తమ వ్యవసాయజీవనాలకు ఉపయోగపడుతుందువల్ల విమర్శిస్తుంటే, దాన్ని దృష్టిలో పెట్టుకొని రా.స్వ.సం. సంకుచితమయిన భావాలు గల సంస్థగా భావించడం అవివేకం.

ఈ మధ్య రా.స్వ.సం. సర్ సంఘచాలక్ శ్రీ బాలాసాహెబ్ దేవరస్ ఇచ్చిన సమాధానాలు పత్రికలలో వచ్చాయి. వ్యక్తుల శీల నిర్మాణం ద్వారా దేశ నిర్మాణానికి కృషి చేస్తున్న సంస్థాన్ని మత పరమైన సంస్థ అనుకోవడం అవివేకం.

సల్గుణకుమార్ వంటి వారికి ఈ ఉత్తరం కొంత జవాబని ఇవ్వగలదని అనుకుంటున్నాను. వారికి 'రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘంని అర్థం చేసుకోండాం అనే భావన భగవంతుడు కలుగ చేస్తాడని ఆశిస్తున్నాను.

భవిడిపాటి సుబ్రహ్మణ్య శాస్త్రి, 6—14—5 ఆవంట వారి వీధి, ఇస్పీసు పేట, రాజమండ్రి, (తూర్పుగోదావరి).

యంచి తెప్పలలో 'మంచి బాబాయి' చిత్రం ప్రారంభోత్సవం

రాజు : మనందరికీ భగవాన్ బాలాజీ కరుణ ఉంటుంది.

గాయ : ధన్యోస్మి స్వామీ !

ఈ సన్నివేశాన్ని శోభన్‌బాబు, ఆయన చిత్రాలపై బాలాజీ చిత్రవితరణ్‌వారు పెట్టుబడి పెడుతుపాపగల మంచితెప్పల గ్రామంలో చిత్రీకరించారు.

'మేరాగాన్ మేరాదేశ్' హిందీ చిత్రం ఆధారంగా 'మంచి బాబాయి' పేరుతో శ్రీ టి. బాబుల్‌నాథ్, శ్రీ జి. లక్ష్మణరావు నిర్మిస్తున్నారు. స్టెటిల్‌రోల్‌ను ప్రముఖ నటుడు శోభన్‌బాబు పోషిస్తుండగా, ఆయన చిత్ర నాయికగా నటిస్తున్నది. ఈ చిత్రంలో ఒక విభిన్నమైన పాత్రను పోషిస్తున్నట్లు 'మంచిబాబాయి' ప్రారంభోత్సవ సందర్భంగా ఆరిగిన పత్రికా సమావేశంలో దర్శకుడు శ్రీ టి. కృష్ణ చెప్పారు.

లక్ష్మీఫిల్మ్స్ జనరల్ మేనేజరు శ్రీ తాళ్ళ వేంద్రరావు క్లాప్ కొట్టగా, లక్ష్మీఫిల్మ్స్ అధినేత శ్రీ కె. ఎల్. ఎన్. ప్రసాద్ కెమెరా స్విచ్ ఆన్ చేశారు.

'చిటుకు చిటుకు మంటూ
చిటుక వేసి ఎగురుకుంటూ
జడాసుకుని వస్తున్నాడోయ్ క్రిష్ణయ్య

అనే యుగళగీతాన్ని పి. వి. రెడ్డి రచించగా బాలు—సుశీల మధురంగా గానం చేశారు. ఈ పాటను చిత్రంలో క్రిష్ణాష్టమి సందర్భంగా జరిగే 'పుట్ట కొట్టే' జాతరలో నాయికా నాయకులపై చిత్రీకరిస్తామని దర్శకుడు తెలిపారు. సుశీల—బాలు పాడిన మరో రెండు యుగళగీతాలను శోభన్—జయచిత్రలపైనా, జానకి పాడిన రెండు నృత్య గీతాలను దీపపైనా చిత్రీకరిస్తామని కూడా ఆయన తెప్పారు.

ఈ చిత్రంకోసం ప్రత్యేకంగా మంచితెప్పల గ్రామంలో వేణుగోపాలస్వామి దేవాలయాన్ని, 5, 6 ఇళ్లను నిర్మించారు. ఈ చిత్రం డిసెంబరు మాసాంతంలోగా పూర్తి అవుతుందని, కాకతిగూడ, తేనర, మన్నెగూడ, బోగారం పరిసర ప్రాంతాలలో ముఖ్య సన్నివేశాలు చిత్రీకరణ జరుగుతుందని దర్శకుడు వెల్లడించారు. ఈ చిత్రాన్ని పూర్తిగా అవుట్‌డోర్‌లో నిర్మించేందుకు ఏర్పాట్లు పూర్తి అయ్యాయి.

శ్రీయుతులు శోభన్‌బాబు, సత్యనారాయణ, మోహన్‌బాబు, రాజబాబు, ఆయన చిత్రత, గీత, నిర్మల, రమాప్రభలతో పాటు కాంతారావు, శ్రీధర్ అతిథి పాత్రలను ఈ చిత్రంలో పోషిస్తున్నారు. సంగీతం కె. వి. మహాదేవన్, మాటలు—సత్యానంద్, పాటలు సి. నా. రె., తేటూరి సుందర రామ్మూర్తి, కెమెరా—సుందరబాబు, కళ—తోట నిర్వహిస్తున్నారు.

— — — — —

తుల్లపల్లిలో బ్యాంకి దోపిడీకి విఫల యత్నం

బందరు, అక్టోబరు 16: మొన్న రాత్రి దివి తాలూకా చల్లపల్లిలో వి ఇండియన్ బ్యాంకులో దొంగతనంకు చేసిన ప్రయత్నం పలించలేదు. దొంగలు బ్యాంకు తలుపులు, స్ట్రాంగురూము తాళం ఎగిరగొట్ట సొమ్ము ఉన్న పెట్టె తెరిచేందుకు విఫలప్రయత్నం చేశారు. అయితే ఆ పెట్టె కూడ రెండు పాండిల్సు దెబ్బతిన్నాయి. కాని పెట్టె తెరవలేక వట్టి చెళ్ళిపోయారని శాఖాధికారులు తెలిపారు. మొన్న ఉదయం 9.30 గం. లకు బ్యాంకు తెరుచుటకు వచ్చినపుడు ఇది జరిగినట్లు తెలిసింది. బ్యాంకులోని రికార్డులుగాని, డాక్యుమెంట్లుగాని ఏవీ లేదని విన్నబడింది. (స్వ. వి.)

అయోధ్యకాండ

యాకుంబాబు పద్మనాభస్వామి

34 వ వర్ణ

జనకుడు సత్యవతి వాణాశాస్ అతవాస్మిన్ వధివ్యతి
అతిథిగా అతిథిం రామం పీత్వారాజ్యా
ద్వివాసితమ్ 4
సంతప్తాం త్రిశిరం మధ్యేచ్ఛ తస్య
రాజ్యస్యదుర్లభం
భరతః శ్రేష్ఠుతో హంతుం
సకుటిగచ్ఛతి 5

మనలను బతికించి మనలోకాలనో తేక మనలను సజీవులంగా తంపి పారవేయాలనో వచ్చి ఉంటారు. లేకపోతే యింత సైన్యములో వస్తారా ? తమకు రాజ్యం పోగొట్టి సొమ్ము ఉన్న పెట్టె తెరిచేందుకు విఫలప్రయత్నం చేశారు. అయితే ఆ పెట్టె కూడ రెండు పాండిల్సు దెబ్బతిన్నాయి. కాని పెట్టె తెరవలేక వట్టి వెళ్ళిపోయారని శాఖాధికారులు తెలిపారు. మొన్న ఉదయం 9.30 గం. లకు బ్యాంకు తెరుచుటకు వచ్చినపుడు ఇది జరిగినట్లు తెలిసింది. బ్యాంకులోని రికార్డులుగాని, డాక్యుమెంట్లుగాని ఏవీ లేదని విన్నబడింది. (స్వ. వి.)

తోడేసిన పరీక్ష వ్రాశాడు.

మన సంస్థ తన బాధ్యతను ఎంతో చక్కగా నిర్వహించుచున్నదో భవిష్యత్తులో ప్రతి వ్యక్తి జాబులకు వెంటనే జవాబులు జాబులు వ్రాయగా, హిందీ ప్రచారమునకు తోడ్పడుతాయి.

ఎం. అహంజాన్, హిందీ పండిత్, తెల్లాకుల్, (కరీంనగర్)

కా. వ్య. సం.

అయ్యా, తి 8—9—77 తేదీ పత్రికలలో కె. పల్లంరాజుమాస్టారు వ్రాసిన తేలు మాటలకు ఈ ఉత్తరప్రత్యుత్తరమవసరమైనది. వారికి సంతోషం కలిగించి వీ మాత్రం పరిజ్ఞానం ఉంటే తెలియనుద్దేశం. జనతాపార్టీ నాయకులు ప్రజలకులకు గురికలి ప్రసిద్ధిపొందారు. ప్రకృతి శిక్షణకు అలవాటుపడ్డవారు స్వయం సేవకులు పార్టీలో ఉంటే పార్టీ పని చక్కగా జరుగుతుందని అనుకోవడం సహజం. అందుచేత సంఘం యువజనతా కలవవ్వ అంటే విమర్శిస్తున్నారు. ఇది వారు డిమాండు చేసిన దానిని కాదన్నందుకు ఉక్రోషంలా కనిపిస్తుంది. ఇకపోతే కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీల విమర్శలు. మొన్న వార్డు ఎన్నికలలో స్వయం సేవకులు తమపై, సంస్థపైఉన్న నిషేధం తొలగించుటకు తమపై ఆక్రమంగా ఈ కాంగ్రెస్ ప్రభుత్వము మోపినకేసులు రద్దు చేయబడుటకు, ప్రజాస్వామ్య పునరుద్ధరణ కొరకు జనతా పార్టీ నలిసిన పోరానికి పూర్తిగా సహకారం ఇచ్చింది. జనతా విజయం సాధించింది. జనతా విజయానికి అధిక కృషి సల్పిన రా.స్వ.సం. అంటే కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీలకు ఉక్రోషం ఉండడం సహజం. అందుచేత వారు విమర్శిస్తున్నారు.

ఎలాగో తమ వ్యవసాయజీవనాలకు ఉపయోగపడుతుందువల్ల విమర్శిస్తుంటే, దాన్ని దృష్టిలో పెట్టుకొని రా.స్వ.సం. సంకుచితమయిన భావాలు గల సంస్థగా భావించడం అవివేకం.

ఈ మధ్య రా.స్వ.సం. సర్ సంఘచాలక్ శ్రీ బాలాసాహెబ్ దేవరస్ ఇచ్చిన సమాధానాలు పత్రికలలో వచ్చాయి. వ్యక్తుల శీల నిర్మాణం ద్వారా దేశ నిర్మాణానికి కృషి చేస్తున్న సంస్థాన్ని మత పరమైన సంస్థ అనుకోవడం అవివేకం.

సల్గుణకుమార్ వంటి వారికి ఈ ఉత్తరం కొంత జవాబని ఇవ్వగలదని అనుకుంటున్నాను. వారికి 'రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘంని అర్థం చేసుకోండాం అనే భావన భగవంతుడు కలుగ చేస్తాడని ఆశిస్తున్నాను.

భవిడిపాటి సుబ్రహ్మణ్య శాస్త్రి, 6—14—5 ఆవంట వారి వీధి, ఇస్పీసు పేట, రాజమండ్రి, (తూర్పుగోదావరి).

ఆకాశవాణి

సోమవారం 17-10-77

హైదరాబాదు-ఏ

ఉ. 6—10 భక్తిరంజని 6—40 సుభాషితాలు 6—45 పాలపనులు 7—15 సంగీత సుధ : ఎస్. జి. పిట్టంపై 7—45 చిత్రమీమ 8—30 సుందరి జి నరికామన్ : గానం 9—00 వాతావరణ సూచన.

మ. 11—45 చిత్రమీమ 1—10 హిందీపాఠం 1—20 పాడి—పంట 1—30 పి. ఎస్. ఎస్. గురురాజ పాట్ గానం.

సా. 5—30 కార్మికుల కార్యక్రమం 6—05 సినిమా ప్రకటనలు 6—25 గ్రామలక్

హింసతో అధికారం రాదు: ధారియా

పూనె అక్టోబర్ 16: హింసాత్మక చర్యల ద్వారా దేశ నాయకత్వాన్ని చేజిక్కించుకోవాలని కాంగ్రెస్‌పార్టీ చేసే ప్రయత్నాలు విఫలమై తీరుతాయని కేంద్ర పౌర సరఫరా మంత్రి శ్రీ మోహన్ ధారియా నిన్న ఇక్కడ షాదీవర్‌వాడా వైదాలంలో జనతాపార్టీ ఎన్నికల సభలో పాల్గొని ప్రసంగించారు.

శ్రీమతి గాంధి అధికారంలో ఉన్నప్పుడు జరిగిన అల్లర్లకు ఆయన విచారం వ్యక్తపరచారు.

శ్రీమతి గాంధి తిరిగి దేశానికి నాయకత్వం వహించలేదు. హింస ద్వారా అసలే పాలించలేదు అని శ్రీ ధారియా అన్నారు.

ఇటీవల శ్రీమతి గాంధి అధికారంలో ఉన్నప్పుడు నగరంలో జరిగిన అల్లర్లను పురస్కరించుకొని ప్రజలక్షేమ జనతాపార్టీపట్ల నమ్మకం ఏర్పరచడానికి ఈ పూర్తిగేంపు ప్రదర్శన ఏర్పాటయింది.

వచ్చే నాలుగు నెలలు మహారాష్ట్రకు గడ్డు కాలం. రాష్ట్రంలో హింస ద్వారా కాంగ్రెస్ నాయకత్వాన్ని పునరుద్ధరిద్దామని ప్రయత్నాలు జరుగుతున్నాయి. అని వివరించారు. పోలీసువారు తమపని చూస్తూ తమ విధ్యుక్త ధర్మాన్ని విస్మరిస్తే, ధర్మ రక్షణకు ప్రజల భద్రతకు కేంద్రం తగిన చర్యలను తీసుకోవలసి వస్తుందని ఆయన అన్నారు.

మహారాష్ట్ర జనతాపార్టీ శ్రీ ఎస్. ఎమ్. జోషిపై గూండాలు దెయ్యి చేసుకొన్నారని, దీన్ని అందరూ ఖండించాలని ముఖ్యంగా పూనానుంచి తాము ఎన్నికయిన పార్లమెంట్ సభ్యులు కాబట్టి శ్రీ జోషికి కర్తవ్యాణ చెప్పుకొంటున్నామని ఆయన అన్నారు.

శ్రీమతి గాంధి అధికారం వదిలిపెట్టడం రాజ్యాంగ ధ్వంసం చేసిన దుకాణాలను నగరంలోని కొన్ని ప్రాంతాలను శ్రీ ధారియా సందర్శించారు.

శ్రీ ధారియా పింప్రి పూనె జనతాపార్టీ, అధ్యక్షులు శ్రీ బాయ్ వైద్య ఈ పర్యటనలో ఉన్నారు.

మానవ జాతి భవితవ్యంపై ప్రపంచ సదస్సు

ఫిబ్రవరిలో ఢిల్లీ ఏర్పాటుకు సన్నాహాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 16: ప్రజా హిత ప్రజ్ఞామహాసభ ఈఖ్యరీలు విశ్వ విద్యాలయం ఆధ్వర్యాన "మానవ జాతి భవితవ్యం" గురించి 1978 ఫిబ్రవరిలో 5 రోజులపాటు సర్వాధికారి అంతర్జాతీయ సదస్సు జరుగుతుంది. ఇందులో తాదాపు వెయ్యిమంది విదేశ ప్రతినిధులు పాల్గొంటారు.

విశ్వ విద్యాలయం వీరోగ్రామ విభాగం డైరెక్టర్ శ్రీ రమేష్ ఎస్. సా నేట ఉదయం ఇక్కడ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ ఈ వివరాలు చెప్పారు. ప్రజల సమస్యల పరిష్కారం రాజకీయవేత్తల ఒక్కరి చేతిలో లేదని ఆయన అన్నారు. మారణాయుధాలతో మానవజాతిని నూరుగుపోవడానికి గురి చేయకుండా నివారించడానికి తమ సంస్థ ప్రజలలో నిరాత్మభావ ప్రచారాన్ని చేస్తున్నదని శ్రీ షా వివరించారు.

తమ విశ్వ విద్యాలయానికి ప్రపంచ వ్యాప్తంగా 540 శాఖలు ఉన్నాయని, అందు 14 దేశాల్లో, 35 శాఖలు ఉన్నాయని ఆయన చెప్పారు. ప్రజలు ఆధ్యాత్మిక విలువల్ని ద్వారా అత్మను తెలుసుకొని, తరతమ భేదాలను నిర్లక్ష్యించినప్పుడు, భూమిపై నే స్వర్గం చూడవచ్చని ఆయన అన్నారు.

ఫిబ్రవరిలో జరిగే ప్రపంచ మహా సభలో రాష్ట్రపతి శ్రీ సంజీవరెడ్డి, ఉప రాష్ట్రపతి శ్రీ బి. డి. జత్తి, ప్రధాని శ్రీ మురార్జీ దేశాయి ప్రభృతులు పాల్గొనగలరని ఆశిస్తున్నట్లు శ్రీ షా చెప్పారు. దేశం లన్ని ప్రాంతాలనుండి ప్రజలు పరిగిగా పాల్గొని మహాసభలను జయప్రదం చేయవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు. మహాసభల సందర్భంగా కళా ఖండాల ప్రదర్శన ఏర్పాటు చేయబడుతుంది.

కరాచీ, అక్టోబరు 16: మాజీ ప్రధాని భుట్టో అనుచరులు, వ్యతిరేకుల మధ్య మొన్న తాళ్కీనద్ద జరిగిన కొట్లాటలో ఒక వ్యక్తి మరణించినట్లు, 5 గురికి గాయాలు తగిలినట్లు పోలీసువారు తెలియజేస్తున్నారు.

సినీ కళాకారుల సమస్యలపై పార్లమెంటులో బిల్లు: అదవాని

న్యూఢిల్లీ, అక్టోబర్ 16: సినీ కళాకారులకు సంబంధించి ఒక బిల్లును త్వరలో పార్లమెంటులో ప్రవేశపెట్టనున్నామని సమాచార శాఖామంత్రి శ్రీ అదవాని గత రాత్రి ఆకాశవాణి యువవాణి కార్యక్రమంలో తెలియజేశారు. ముసాయిదా బిల్లు వెక్కువ సంవత్సరాల క్రితమే భూపాందినదనుచుంది చెప్పారు. ఫిలిం సెన్సార్‌షిప్‌పై తిరిగి క్రొత్తగా కమిటీ నియమించడానికి తమ సుముఖంగా లేనున్నారు.

"రేడియో, టెలివిజన్‌లలో క్యాజువల్ ఆర్టిస్టుల వ్యవహారం ఆలోచిస్తున్నాము. ఈశాఖపై నేను అధ్యక్షం వహించినప్పుడుంది ఈ సమస్యను సమాచిత స్థాయిలో పుంచడానికే ప్రయత్నిస్తూ ఏర్పాటు. ఈ వారంలోకూడా క్యాజువల్ ఆర్టిస్టులకు సంబంధించి వెక్కువ సమావేశాలు జరిగాయి. త్వరలో పరిష్కారం కనుగొనగలమని ఆశిస్తున్నాము.

రేడియో, టెలివిజన్‌లకు మరింత స్వేచ్ఛ నివ్వడం నా అభిమతం. ఏ ఇతర దేశంలో నయినా పరే స్వయం పాలనాధికారంగల సంస్థలతో సమానమయిన అధికారాలను ఇక్కడ రేడియో, టెలివిజన్ సంస్థకూడా కలిగి వున్నదని చెపగలను.

నూతన వ్యవస్థ పాటించిన ఒక గొప్ప విజయం. జాతీయ రంగంలోని ప్రగతిని తుల్యస్థితిలో చూపడం. ప్రతిపక్షాల అభిప్రాయాలనుకూడా నివేదిస్తున్నాము. ఈ విధయమై నాకు సంతృప్తి కలుగుతున్నది. ఫిల్మ్స్ డివిజన్‌లో కూడా స్వయం పాలనాధికారం ప్రసాదించాలని ఆలోచిస్తున్నాము.'

'భారతీయ పత్రికలు పాశ్చాత్య పత్రికలతో పోల్చితే ఇంకా ఎక్కువ తుల్యస్థాయిలోను, హుందాగాను నిర్వహించబడుతున్నవని అంగీకరించాలి. విధయంకంటె వ్యక్తులే ఇక్కడ ఎక్కువ ప్రాముఖ్యం కలిగి వున్నట్లు మన పత్రికల తీరు తెలుపుతున్నది. ప్రముఖ వ్యక్తులకు ప్రాముఖ్యం ఇచ్చే బదులు అసలు విధయాలకు ప్రాముఖ్య మివ్వడం మంచిది.'

రేడియో టి. వి. లపై పార్లమెంటు అదుపు వాంఛనీయం

'దేశంలో స్వతంత్ర రేడియో వ్యవస్థను ఏర్పాటుచేసే ఆలోచన ఎప్పుడూ జరుగలేదు. అలు మనదేశ పరిస్థితులకు అలాంటిది తగదు. ప్రయివేటు ప్రసారాలకు ఇక్కడ అవకాశం కల్పించరాదనే నా భావం. ఆస్ట్రేలియన్ బ్రాడ్‌కాస్టింగ్ సంస్థ ప్రతినిధులతో నేను చర్చించాను. ప్రయివేటు రేడియో వ్యవస్థ లక్ష్యాలు అభిరుచులకు విరుద్ధమయింది.'

న్యాయంగా ఈ రేడియో టెలివిజన్లను పార్లమెంటు అదుపు ఆజమాయిషీ ఉండాలి. అయితే నిష్పక్షపాతగా అర్థికి పెత్తనం స్వతంత్రమయినదిగా వుండాలి. ఈ వ్యవస్థను పార్టీ ప్రచారానికి ఉపయోగించుకోరాదని నా ఉద్దేశం."

"రెండవ ప్రెస్ కమీషన్ నియామకం గురించి ఇంకా ఎలాటి నిర్ణయానికి రలేదు. వార్తాపత్రికల యాజమాన్యం విస్తృత పరచాలన్న ఆందోళన గుర్తించవున్నాము. సమాచార్‌పై మంత్రివర్గ ఉపసంఘం తమ వదని పార్లమెంటు వచ్చే సమావేశంలోగానీ ముగిస్తుందని ఆశిస్తున్నాను."

చికిత్సకోసం హిలరీ మన్నాకు తరలింపు

బరేలి, అక్టోబరు 16: ఆస్ట్రేలియన్ ఎడ్మండ్ హిల్లరీని తరలించేందుకుగాను ఇండియన్ ఎయిర్ ఫోర్స్‌కు చెందిన 2 హెలికాప్టర్లు నిన్న తెల్లవారు జామున నార్‌పర్ బట్‌కు వెళ్లాయి. 1700 ఎత్తుగల నార్‌పర్ బట్‌లోని ఒక శిబిరంలో ఆయన అస్వస్థతకు గురయినారు.

తరువాత ఒకే హెలికాప్టర్‌లో బరేలీనాడ్ నుండి 3 కి. మీ. దూరంలోని నున్నాకు ఆయనను తీసుకొని వచ్చారు. అక్కడ ఆయనకు చికిత్సాగారు. ఉల్లాసకరంగా వున్నట్లు తెలుస్తున్నదని.

సంపూర్ణ విప్లవం గాంధేయ సిద్ధాంతం కాదు: కృపలానీ

జౌన్పూర్, అక్టోబరు 16: సంపూర్ణ విప్లవం గాంధేయ సిద్ధాంతంకాదని, అది పశ్చిమదేశంనుండి దిగుమతి చేసుకున్న సిద్ధాంతమని ఆచార్య జె. బి. కృపలానీ అన్నారు.

జయప్రకాశ్ అమృత మహోత్సవం సందర్భంగా ఇక్కడ ఏర్పాటయిన సభలో ప్రసంగిస్తూ, సమగ్రమైన విప్లవం రావాలని గాంధిజీ అన్నారని, జయప్రకాశ్ ఆయనను మించినవారు కాదని శ్రీ కృపలానీ అన్నారు.

సంపూర్ణ విప్లవ సిద్ధాంతం పాత ప్రభుత్వాన్ని కూల్చదోయడానికి కమ్యూనిస్టులు ప్రయత్నించిన, చైనా నుంచి దిగుమతి చేసుకొనబడినదని ఆయన చెప్పారు.

చైనాలో సంపూర్ణ విప్లవంలో విశ్వాసం గల వారందరినీ వివాహాలు చేసుకోవద్దని, సంసార బంధాలు పెట్టుకోవద్దని కోరడం జరిగిందని; ఇది భారతీయులకు ఆమోదయోగ్యమైన విధయంకాదని ఆచార్య కృపలానీ అన్నారు.

ప్రజా స్వామ్యపరమైన క్రమశిక్షణను పాటించవలసిన అవశ్యకతను ఆచార్య కృపలానీ నొక్కి చెప్పారు. దీనిని ప్రజా జీవనంలోని ప్రతిరంగంలోనూ అనుసరించడం అవసరమని ఆయన అన్నారు. స్వచ్ఛందంగా క్రమశిక్షణను అనుసరించకపోతే వారు తరువాత నియంతృత్వ దోరణలో క్రమశిక్షణ ప్రవేశపెట్టబడినప్పుడు దానిని తప్పించుకోలేరని ఆచార్య కృపలానీ అన్నారు.

విమాన ప్రమాదం: పైలట్ మరణం

పాటియాల, అక్టోబరు 16: ఇక్కడికి 48 కి. మీ దూరంలోఉన్న సిధుఘర్ ఫ్లైట్‌స్టేషన్ దగ్గరగా భారత వైమానిక దళానికి చెందిన విమానం నిన్న ఉదయం కూలిపోగా పైలట్ మరణించాడు.

పాల్వాల్ విమానాశ్రయంనుంచి ఈ విమానం బయలుదేరింది.

సంఘ విద్రోహులకు ఇందిరాగాంధి ప్రోద్బలం

లక్నో అక్టోబరు 16: దేశంలో అరాచక పరిస్థితులను దెబ్బగొట్టి సంఘ విద్రోహ శక్తుల మద్దతుతో అధికారం గుంజుకుందామని శ్రీమతి ఇందిరాగాంధి ప్రయత్నిస్తున్నట్లు ఆరోగ్యమంత్రి శ్రీ రాజనారాయణ్ ఆరోపించారు. మహారాష్ట్రలో ఇందిరా అనుకూలవర్గాలు జనతాపార్టీ కార్యాలయాలనే దగ్ధం చేశారని నిక్కచ్చిగా ఇక్కడ విలేకరులకు తెలిపారు. ప్రభుత్వం ఇలాంటి పనులను సహించదని, నేరస్థులను జాప్యం లేకుండా శిక్షిస్తుందని ప్రకటించారు.

"కాంగ్రెసులో ఇందిరా—వ్యతిరేకవర్గానికే మెజారిటీ అని నాకు సమాచారం అందింది. తప్పుకుంటే వారు ఆమెను తొలగించి నేడు గలరు. అవినీతిపరులు సి.బి.ఐ. విచారణలో చిక్కుకున్నవారు మాత్రమే ఆమె ప్రక్కన వున్నారు. భారీ పారిశ్రామికవేత్తలు ఆమెకు పెట్టుబడిపెట్టి అధికారంలోకి తీసుకురావాలని చూస్తున్నారు. నేను వారిని హెచ్చరిస్తున్నాను. ఎవరూ వారిని కాపాడలేరు. గతంలో వారు సమాజంపట్ల చేసిన నేరాలకు వారిని తీవ్రంగా శిక్షించడం జరుగుతుంది. ఆమె అధికారంలో వుండినపుడు పెద్ద ఎత్తున లాభాలు ఆర్జించారు గనుకనే అవినీతిపరులయిన పారిశ్రామికవేత్తలు ఆమెకు మద్దతు నిస్తున్నారు. జనతాపార్టీలో సహా అన్ని పార్టీల వారికి నా విజ్ఞప్తి ఆమె సాగిస్తున్న దష్ప్రచారానికి లొంగిపోవద్దనే."

అదవాని విమర్శ

రేడియో—సమాచార మంత్రి శ్రీ అదవాని నిన్న సిమ్లాలో విలేఖరులతో మాట్లాడుతూ అధికార దురహంకారం, ప్రజాస్వామ్యసూత్రాలకట్ట ఏవ్యాభావం, లక్ష్యసాధనల పవిత్రతను పాటించుకుండా అధికారంలోకి రావాలన్న తాపతాయ, ఇందిరాగాంధి లక్ష్యాలని పర్శించారు. ఆమెకు ఏదయినా అధికార పీటం కట్టబెట్టడం కాంగ్రెసు పార్టీకే ఆత్మహత్యా సదృశం కాగలదని హెచ్చరించారు.

ఆయినా ఆమె ఎమర్జెన్సీ కొనసాగింపునే వాంఛిస్తున్నదని జనతాపార్టీ నిరూపించడం శ్రేయస్కరమన్నారు.

మారుతి వ్యవహారం: ఎఫిడవిట్లకు 31వరకు గడువు

న్యూఢిల్లీ, అక్టోబరు 16: మారుతి కంపెనీ వ్యవహారాల దర్యాప్తు సంఘంముందు ఎఫిడవిట్లు దాఖలు చేయడానికి ఇవ్వబడిన గడువు బుధవారం అక్టోబరు 15 నుండి అక్టోబరు 31 వ తేదీకి పొడిగింపబడింది.

గడువును పొడిగించాలని కోరుతూ సంఘానికి అభ్యర్థనలు వచ్చాయి. ఈ అభ్యర్థనలను పురస్కరించుకుని సంఘం గడువును 31 వ తేదీ వరకు పొడిగించింది. ఎఫిడవిట్లను దాఖలు చేయాలనుకున్నవారు పార్యమైనంత త్వరలో వాటిని దాఖలు చేయవచ్చునని పత్రికా ప్రకటన తెల్పుతున్నది.

సంఘం ముందు దాఖలు చేయబడే ఎఫిడవిట్లకు ఢిల్లీ కేంద్రపాలిత ప్రాంతంలో హర్యానా రాష్ట్రంలో స్టాంప్‌డ్యూటీ ఉండదు.

కేంద్ర మంత్రి బహుగుణ హైదరాబాద్ రాక

హైదరాబాద్, అక్టోబర్ 16: కేంద్ర పెట్రోలియం రసాయనాల మంత్రి శ్రీ హెచ్. ఎల్. బహుగుణ ఈ నెల 21వ తేదీ శుక్రవారం ఉదయం 11 గం. లకు ఇక్కడ గాంధిభవన్‌లో శ్రీ జయప్రకాశ్ నారాయణ జన్మదినోత్సవాల సమాప్తి ఉపన్యాసం చేస్తారు. చేయబోవు ఇందిరాగాంధి అంతర్జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీ నాన జీదేశ్‌ముఖ్ అన్నారు.

హైజాకర్ల బెదిరింపుకు లొంగి విమానానికి ఇంధనం సప్లయి

దుబాయ్, అక్టోబరు16: తమ ఆధీనంలో వున్న విమానానికి ఇంధనం సమకూర్చని పక్షంలో కెప్టెన్‌ను ఛద్దరు బందీలను ఉరితీస్తామని ఎత్తిన జర్మనీ విమానం హైజాకర్లు బెదిరించేసరికి వారి కోర్కెను అంగీకరించడానికి నిర్ణయం జరిగినట్లు అధికారులు చెప్పారు. తక్షణం ఇంధనం ఇవ్వకపోతే తరువాత 84 మంది బందీలను కూడా ప్రతి బందిమిషులకు ఒకరు చొప్పున చంపివేస్తామని హైజాకర్లు హెచ్చరించారు.

జబ్బుగా వున్న ముగ్గురిని పిల్లలను విడుదలచేస్తే ఇంధనం నివ్వలేనని ప్రభుత్వం తరపున సంప్రతిస్తున్నవారు భావించారు. కాని మొదటి హెచ్చరికగడువు దాటగానే హైజాకర్లు మరో ఆరుగంటపాటు గడువిచ్చినందున ఇంధనం ఇవ్వడానికి వారు వప్పుకున్నారని అధికారులు పేర్కొన్నారు. గడువు ముగిసిదాడానికి కొద్ది నిముషాలు ముందుగా మాత్రమే ఇంధనం నింపుకున్న ఒక ట్యాంకరు అటువైపు నడిచింది. హైజాకర్ల గడువు ముగుస్తుంది.

పోలీసుల ప్రమేయంతో తప్పిన సహగమనం

జైపూర్, అక్టోబరు 16: పోలీసులు సమయానికి అడ్డుపడి సీకార్ జిల్లా రమున గ్రామంలో ఒక సహగమనాన్ని ఆపారు.

భర్తను కోల్పోయిన బదామీ అనే ఒక వృద్ధ స్త్రీ భర్తతోపాటు తాను కూడా చితిలోపడి మరణించడానికి నిశ్చయించుకుంది. అయితే ఈ సమాచారం ఎలాగో పోలీసులకు తెలిసివుంది. ఆ వెంటనే పోలీసు అధికారులు ఆ గ్రామానికి వెళ్ళి ఆమెకు నచ్చచెప్పి ఇంటికి పంపించారు.

సంగ్రహ వార్తలు

మహబూబ్‌నగర్‌లో వేణుగాన కచ్చేరి

పౌరక మునిసిపల్ టౌన్ హాలులో త్యాగరాజ గాన సభవారి ఆధ్వర్యంలో ఆకాశవాణి హైదరాబాదు కేంద్ర నిలయ విద్వాంసులు శ్రీ వి. శ్రీనివాస్ వేణుగాన కచ్చేరి జరిగింది. శ్రీ ఆకెళ్ళ మల్లికార్జున శర్మ వయొలిన్, శ్రీ ఎల్లా వేంకటేశ్వర్లు మృదంగం కచ్చేరికి సహకారం అందించారు.

ముఖ్య అతిథి డా. మల్లికార్జున శాస్త్రి కళాకారులకు మెమెంటోలు అందజేశారు. శ్రీ వి. గోపాలం సభకు అధ్యక్షత వహించారు. కార్యదర్శి శ్రీ ఎల్. సూర్యనారాయణ వందన సమర్పణ కావించారు.

చంద్రూరులో 'పాటలపోటీ'

స్థానిక యంగ్‌స్టర్స్ క్లబ్‌లో ఎస్సీ యువజన సంఘ అధ్యక్షుడు ఇటీవల పాటల కార్యక్రమం జరిగింది. ఈ పోటీలో ప్రథమ బహుమతి— శ్రీ జి. శివాజి, ద్వితీయ బహుమతి — శ్రీ రాములింగం, ప్రత్యేక బహుమతి శ్రీ చంద్రశేఖర్ గెల్చుకొన్నారు. ఈ కార్యక్రమానికి శ్రీ శ్యామ సుందర శర్మ, శ్రీ కోటిరెడ్డి ప్రభృతులు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు.

జగిత్యాలలో చేనేత సహకార సంఘ సభ

జగిత్యాల చేనేత సహకార సంఘం 28 వ వార్షికోత్సవ మహాసభ శ్రీ భీమ్ దుర్యోధన అధ్యక్షతన జరిగింది. సభ్యుల కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీ నరమాల లక్ష్మణ్ సభను ప్రారంభించారు. శ్రీ కడకుంట్ల గంగారాం వార్షిక నివేదిక చదివారు.

రెవిన్యూ అధికారికి సన్మానం

మిర్యాలగూడ రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ శ్రీ యం. రాజారెడ్డి జరిగి వస్తుండగా నిడ్చోలు వద్ద, బస్సులలో సర్క్యులేటింగ్ లైబ్రరీ సభ్యులు, పాఠకులు సర్క్యులేటింగ్ లైబ్రరీ సభ్యులు ఇటీవల సన్మానసభ ఏర్పాటు చేశారు. పట్టణంలోని దాదాపు 30 సంఘాలు ఆయనను పూలమాలలతో సన్మానించాయి.

మిల్కర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ గండం విశ్వనాథం శ్రీ రాజారెడ్డిని పట్టు శాలువతో సన్మానించగా పట్టుశాలువలు, బహుమతులు తీసుకోకూడదన్న ప్రభుత్వ నిర్ణయాన్ని అనుసరించి ఆయన గౌరవార్థం పట్టు శాలువను వేంచేయగావచ్చిన 350 రూపాయలను చిన్నారి బాలురు పరిపాలనా నిమిత్తం ఇవ్వడానికి స్థానిక 'బాలవిహార్' కు బహూకరించారు.

మధు స్వాగతంతో సభ ప్రారంభమైనది. జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ రామనాథం అధ్యక్షత వహించారు. శాసనసభ్యుడు శ్రీ తిప్పన క్రిష్ణారెడ్డి, శ్రీ వి. మాధవరెడ్డి సభాధిపతులను అలంకరించారు.

శ్రీ సగిలి పెనుమంట్లాచారి వందన సమర్పణ చేశారు. పట్టణ ప్రముఖుల అభినందనలతో సభ సమాప్తమయింది. (స్వ.వి.)

కామారెడ్డిలో చైతన్యసంస్థ ఏర్పాటు

సామాజిక ప్రతిబింబాలైన కళల ద్వారా ప్రజలలో జాత్రీయమైన భృతభావం పెంపొందించి, యువతలో నిర్మాణమైయున్న కళా శక్తిని జాగృత పరిచి, సృజనాత్మక శక్తిని పెంపొందింపజేయాలి. అనే లక్ష్యంతో కామారెడ్డిలో 'చైతన్య సాహితీసంస్థ' ఏర్పాటయింది. సంస్థలో సభ్యులుగా చేరదలచువారు కన్వీనరు (ఎస్. జి. ఐ. కాలనీ, కామారెడ్డి)ను సంప్రతించవచ్చు.

ఉద్యోగ భద్రతకై అప్రెంటీసుల విజ్ఞప్తి

కొత్తగూడెం థర్మల్ విద్యుత్‌కేంద్రంలో పర్మనెంటు పూర్తి చేస్తున్న అప్రెంటీసులు యిటీవల లుక్కడకు వచ్చిన ముఖ్యమంత్రికి విద్యుత్‌శాఖ మంత్రికి విలువైన సమర్పిస్తూ తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. తమకు నెలకు యిస్తున్న ఉపకారి వేతనాన్ని రు. 250 లకు పెంచాలని వారు కోరారు.

రాజధాని వార్తలు

"హైదరాబాద్‌లో కళాతరంగిణి"

సాంస్కృతిక, కళారంగాలను అభివృద్ధి పరచాలనే ఆశయంతో కొందరు కళాభిమానులు "కళాతరంగిణి" అనే పేరుతో ఒక సాంస్కృతిక, కళా సంస్థాన్ని ఏర్పాటు చేశారు. ఇటీవల జరిగిన ఎన్నికలలో ఈ క్రింది కార్యవర్గం ఎన్నికైనది.

అధ్యక్షులు: బి. దయాకర్, ఉపాధ్యక్షులు: ఎ. సుదర్శన్ రావ్. కార్యదర్శి: మహమ్మద్ ఇంతియాజుద్దీన్, అదనపుకార్యదర్శి: మహమ్మద్ హమీద్ అలీ.

సాంస్కృతిక కార్యవర్గము: అధ్యక్షులు, మెహర్ బాన్ అలీ, ఉపాధ్యక్షులు: యల్. హరేంద్రబాబు, ఉపాధ్యక్షురాలు: కుమారి మీనాక్షి.

కళాతరంగిణి కార్యక్రమ నిర్వాహకులుగా యస్. అరవిందకుమార్ నియమితులైనారు.

శ్రీనివాస సాహితీ సమితి రచయితల సమావేశం

శ్రీనివాస సాహితీసమితి ఆధ్వర్యంలో గత ఆదివారం అంతర్జాతీయ తెలుగు సంస్థ కార్యాలయంలో రచయితల సమావేశం జరిగింది.

అంతర్జాతీయ తెలుగు సంస్థ డైరెక్టరు డి. పోణంగి శ్రీరామ అప్పారావు అధ్యక్షత వహించారు. శ్రీ పోతుకూచి సుధకు పరిచయం చేశారు.

సాహితీ చైతన్య శ్రీ పోతుకూచి సాంబశివరావు తమ పద్యకావ్యం 'శిఖరాలు' నుండి కావ్యగానం చేశారు. రచయితలకు సందేశం యిస్తూ రచయితలు తమ రచనలలో సమకాలీన పరిస్థితులను ప్రతిబింబింప జెయ్యాలన్నారు.

తదనంతరం జరిగిన స్వీయ రచనా పఠనంలో శ్రీయుతులు చి. యస్. మూర్తి, కాశీ, పాటకోడేటి సత్యనారాయణరావు, కావ్యసుధ, వజలుల్లా, తుంగతుర్తి, శ్రీమతి కె. సీత మహాలక్ష్మి, కుమారి సుజాత పాల్గొన్నారు.

తొలుత సమావేశకర్త సమితి కోశాధికారి శ్రీ ఏ. జి. జనార్దనరావు సభికులకు స్వాగతం పలికారు. ఆఖరున సమితి కార్యదర్శి శ్రీ తుంగతుర్తి విశ్వనాథశాస్త్రి కృతజ్ఞతలు చెప్పారు.

శివానంద కుష్ఠురోగుల పునరావాస గృహనిర్వహణ హ్యూ. కార్పరేషన్‌కు బదలాయింపు

కూకట్‌పల్లి శివానంద కుష్ఠురోగుల పునరావాసగృహం నంపోషంపం ఇటీవల సమావేశమై పునరావాసగృహంలోఉన్న రోగులమధ్య క్రమశిక్షణ కొరవడటం చూసి విచారం వ్యక్తపరచారు. రోగం నయమైన తరువాత వెళ్ళిపోవలసిన వారు గృహాన్ని వదలి వెళ్ళడానికి తిరస్కరించడం అధికారులను గృహంలోకి రావివ్వక పోవడం మొదలయిన అక్రమచర్యలు అక్కడ కొనసాగుతున్నాయి. పరిస్థితులు చక్కబడగానే స్థానిక మునిసిపల్ కార్పొరేషన్ దీని నిర్వహణను చేపడుతుంది.

ఈ పునరావాస గృహాన్ని జనవరి 26 77 న తెరచారు. 850 మంది కుష్ఠురోగులు చికిత్సకు పునరావాసానికి ఇందులో చేరారు.

వనస్పతి సిబ్బంది యూనియన్ ఆఫీస్ ప్రారంభోత్సవం

కార్మికమంత్రి శ్రీ టి. అంజయ్య హైదరాబాద్ వనస్పతి సిబ్బంది యూనియన్ నూతన కార్యాలయ భవనానికి ఇటీవల శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంలో శ్రీ అంజయ్య మాట్లాడుతూ యూనియన్ అధ్యక్షులు శ్రీ డి. రామకృష్ణ కార్మికులకు యూనియన్వాదానికి మధ్య సమతుల్యతతో ఒప్పందం కుదిరినందుకు అభినందించారు. కార్యనిర్వాహక మండలి సభ్యులు శ్రీ మధుసూదనరెడ్డి అధ్యక్షత వహించారు. పారిశ్రామిక కార్మికుల సమస్యల ప్రధాన కార్యదర్శి శ్రీ రాంమోహనరావు కార్మికుల పక్షాన్ని కొనియాడారు.

ఫ్యాక్టరీ కార్మికులు యూనియన్ అధ్యక్షులు శ్రీ డి. రామకృష్ణకు ఒక వెస్పా స్కూటర్‌ను బహూకరించారు. ఫ్యాక్టరీమేనేజర్ శ్రీ ప్రసాదరావు, సంయోజకులు శ్రీ ఎం. దేవయ్య శ్రీ ఎస్. వి. ఆర్. లక్ష్మణ్ సమావేశంలో పాల్గొన్నారు.

జనతా నాయకుని బార్ ప్రారంభోత్సవానికి తీవ్ర నిరసన

ఇటీవల రాష్ట్ర జనతా పార్టీ కోశాధికారి శ్రీ బాబుల్‌రెడ్డి ఒక పెద్ద హోటల్లో బార్ ప్రారంభోత్సవం చేసినందుకు పత్రికల ద్వారా తెలిసి రాష్ట్ర మద్యనిషేధ సమితి నిరసిస్తూ తమ తీవ్ర నిరసనను ప్రకటించింది.

హోమియో వైద్యం

హోమియో వైద్యము నేర్చుద్వారాదేశు) కాని H.L.M.S/H.M.B.S/R.M.P. సర్టిఫికెట్లు పొందవచ్చును. వివరములకు శ్రీ సారసింహా హోమియో డిస్పెన్సరీ, ఉర్లిపాలెం, గుంటూరు జిల్లా. (ఎ.వి.)

ఏజంట్లు కావలెను

రబ్బరుస్టాంపు ఆర్డర్లు బుక్‌చేసి పంపించుటకు ఏజంట్లు కావలెను. కమీషన్ 40%
N. S. SUBRAMANIAN
9, South usman Road, T.Nagar
Madras. 600017



ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటి బోర్డు
విద్యుత్ సౌధ, హైదరాబాదు—49.

పేపర్ బిటముల సప్లయి కొరకు టెండరు నోటీసు

విషయము:— పేపర్ బిటముల సప్లయికొరకు 28—9—1977 తేదిగల ఇండియన్ ఎక్స్‌ప్రెస్ / ఆంధ్రపత్రికలో ప్రచురించబడిన ప్రకటన.

టెండరు స్పెసిఫికేషన్లు కొనుగోలు చేసుకొను ఆఖరు తేదిని 15—10—1977 తేదివరకు పొడిగించడమైనది. వీలు మీద కవర్లలో కొటేషన్లు తీసుకొను ఆఖరు తేదిని ది. 31—10—1977 నాడు మధ్యాహ్నం 2 గంటల వరకు పొడిగించడమైనది.

జి. వెంకటేశ్వర్లు,
మేనేజర్, (జనరల్ పర్చేజ్)

రాష్ట్రాలకు ఎక్కువ అధికారం అవసరం: సుందరయ్య

హైదరాబాద్, అక్టోబరు 16: ప్రస్తుతం మన రాష్ట్రాలకు వున్న హక్కులు సంపాయతీ సమితి కున్న హక్కులకన్నా లతీకొట్టిగా మాత్రమే ఎక్కువని, ఈ పరిస్థితి పూర్తిగా మారి రాష్ట్రాలకు అవసరం వుందని మార్క్సిస్ట్ పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య అన్నారు.

హైదరాబాద్ నగర సి. పి. ఎం. విభాగం ఏర్పాటు సమావేశాన్ని ప్రారంభిస్తూ శ్రీ సుందరయ్య నిరుద్యోగం, ధరల పెరుగుదల, భూసంస్కరణలు, వ్యవసాయ కార్మికుల వేతనాలు మున్నగు సమస్యలు సమస్యలు నానాటికీ పెరిగిపోతున్నాయని అన్నారు. ఈ సమస్యల పరిష్కారానికి సామర్థ్యపరిధగల ప్రత్యామ్నాయం ఒకటి అవసరమని, సామాజికాలు యింతవరకూ అలాంటి ప్రత్యామ్నాయాన్ని సమకూర్చ జాలకపోయినందున ప్రజలే అందుకు పూనుకోవాలని శ్రీ సుందరయ్య పిలుపు యిచ్చారు.

పౌర సౌకర్యాలకు సంబంధించినంతవరకూ గత ఆరునెలల జనతా పాలనలో పరిస్థితి చాల వరకూ మెరుగైందని శ్రీ సుందరయ్య అన్నారు.

అయితే సీపీ, 42వ సవరణ, అవసర ప్రాతిపదిక పై సమీక్షణం మున్నగు సమస్యలు యింకా పెండింగ్‌లోనే వున్నవన్నారు. కాంగ్రెస్ వారి భూసంస్కరణల ద్వారా 6 కోట్ల ఎకరాల మిగులుభూమి లభిస్తుందన్న అంచనా తారుమారై 40 లక్షల ఎకరాల మిగులు భూమి మాత్రమే లభించిందనీ, ఇక జనతా ప్రభుత్వం గతంలో చేసిన చట్టాన్ని అమలు చేస్తామంటున్నదే కాని కొత్త చట్టం చేయడానికి పుర్యోగించటం లేదనీ ఆయన పేర్కొన్నారు.

30 నిళ్ళుగా ప్రజల నోరు నొక్కించడం కోసం కాంగ్రెస్‌వారు అప్పుడు ఆకర్షణీయమైన నినాదాలతో రంగంలోకి దిగారని శ్రీ సుందరయ్య హెచ్చరించారు. సామరస్య సంఘటన బలం సీ. పీ. ఎం. పెరుగుదలపై ఆధారపడి వుందన్నారు.

సభకు శ్రీ పీ. ఎల్. దాస్, శ్రీ ఎం.పి. రావ్, శ్రీ కె. బి. రఘులో కూడిన అధ్యక్ష వర్గం నిర్వహించింది.

ఇందిరకు నాయకత్వం కట్టబెట్టే యత్నాలు

నాగరాజు విమర్శ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 16: నియంతృత్వంతో పార్టీని నాశనం చేసిన శ్రీమతి ఇందిరాగాంధికి తిరిగి అధికారం కట్టబెట్టడానికి, కాంగ్రెస్‌ను వ్యక్తిపూజకు అలవాటు పడిన వారు ప్రయత్నించడం, సిగ్గుచేటులని, రాష్ట్ర యువజనతా అధ్యక్షుడు శ్రీ వినుకొండ నాగరాజు నిన్న ఇక్కడ ఒక ప్రకటనలో విమర్శించారు.

శ్రీమతి గాంధి అధికారంలోవున్నంతకాలం సోషలిస్టు విధానాలను వ్యతిరేకిస్తూ, తాను అభ్యుదయవాదిగా చెప్పుకొని ప్రజలను మోసగించేందుకు, సోషలిస్టు సిద్ధాంతాలను వల్లిస్తున్నారని శ్రీ నాగరాజు ఆరోపించారు.

కాంగ్రెస్ పార్టీని తిరిగి తన జేబులోనుంచుగా చేసుకోడానికి శ్రీమతి గాంధి ఇటీవల చేస్తున్న యత్నాలు. అత్యవసర పరిస్థితిని, సీపీ చట్టాన్ని సమర్థిస్తూ, ఆమె చేసే ప్రకటనలు ఆమె నియంతృత్వ పోకడలకు నిదర్శనాలని ఆయన పేర్కొన్నారు.

తాను ఒక్కతే కాంగ్రెస్ పార్టీని నడుపడానికి శ్రీమతి గాంధి ఇటీవల చేస్తున్న ప్రయత్నాలను ఒక వైపున, జనతా పార్టీ సమష్టి నాయకత్వాన్ని ఒకవైపున ప్రజలు పరిశీలిస్తే నియంతృత్వానికి, ప్రజాస్వామ్యానికి గల తేడా ప్రజలకు అవగతం కాగలదని శ్రీ నాగరాజు నిరూపించారు.

శ్రీమతిగాంధి వంటి నియంత పాత ఎత్తుగడలతో తిరిగి రాజకీయ రంగంలో ప్రవేశించకుండా ప్రజలు అప్రమత్తంగా వుండాలని శ్రీ నాగరాజు విజ్ఞప్తి చేశారు.

ప్రకటన

కైకయ్యూరెన్సుకార్పొరేషను ఆఫ్ ఇండియా

విజయవాడ, పూర్ణానందం పేట, కొత్త వారి వీధిలోని డోరు నెం. 16/3/2 కల మా కు చెందిన బిల్డింగు అద్దెకు యివ్వబడును. కావలసిన వారు దరఖాస్తులను అద్దె మొదలగు వివరములతో ది. 22.10.77 తేదీలోపల ఈ క్రిందివిరునామాకు పంపగలరు.

డివిజనలు మేనేజరు,
కైకయ్యూరెన్సుకార్పొరేషనుఆఫ్ ఇండియా,
జీవన్‌ప్రకాష్, మచిలీపట్నం.







లలితకళా అకాడమీ నూతన కార్యవర్గం ఎన్నిక: నరోత్తమ రెడ్డికి అధ్యక్ష పదవి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 16: ఆంధ్రప్రదేశ్ లలిత కళా అకాడమీ నూతన అధ్యక్షులుగా శ్రీ ఎన్. నరోత్తమ రెడ్డి, ఉపాధ్యక్షులుగా శ్రీ పీ. ఎస్. ఎస్. పద్మనాయక్, గౌరవ కార్యదర్శిగా శ్రీ పీ. టి. రెడ్డి ఎన్నికయ్యారు. నిన్న జరిగిన అకాడమీ సర్వసభ్యసమావేశంలో శ్రీ ఎం. ఎల్లప్ప (ఎం. ఎల్. ఎ.) అధ్యక్షతన ఎన్నికలు జరిగాయి.

రాష్ట్ర ప్రభుత్వ సాంస్కృతిక వ్యవహారాల ప్రత్యేకాధికారి డాక్టర్ అంజలి నరసింహాన్ను అకాడమీ కోశాధికారిగా ప్రభుత్వం నియమించింది.

అకాడమీ కార్యవర్గ సభ్యులుగా శ్రీయుతులు వి. పూర్ణానందశర్మ, ఎన్. రామానుజరావు, పి. విఠలగోపాల రెడ్డి, ఎం. శ్రీనివాసరావు, కె. రాజయ్య, డాక్టర్ కె. విశ్వనాథం, పి. ఎస్. పంచ్‌రత్నేశ్, పి. ఆర్. రాజు ఎన్నికయ్యారు.

అకాడమీ నూతన పాలక వర్గం 5 ఏళ్ల పాటు అధికారం లోవుంటుంది. అకాడమీ ఆర్థిక సంఘానికి శ్రీ ఎం. ఎస్. మూర్తి ప్రతినిధిగా ఎన్నికయ్యారు. ప్రముఖకళావిమర్శకుడు శ్రీ ఎం. ఎస్. రామన్ (బొంబాయి) శ్రీ మహమ్మద్ యూనిస్ (న్యూఢిల్లీ) శ్రీ కూరవామమూర్తి (మద్రాసు) అకాడమీ సభ్యులుగా ఎన్నికైన ప్రముఖులలో వున్నారు.